

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



## దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా?

3



బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బాబాసాహెబ్ చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళి అర్పిస్తున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్రాధ్యక్షుడు పల్లా శ్రీనివాస్


## విజ్ఞతలేని మాటలకు విలువలేదు

- పార్టీ నేతలతో భేటీలో చంద్రబాబు వ్యాఖ్య
- జగన్ మీడియా సమావేశాలపై ఎద్దేవా
- ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందంటూ సంతృప్తి

2

# అది.. భక్తుల మనోభావాలపై దాడి

బాబాయ్ హత్యే వాళ్లకి చిన్న విషయమైనప్పుడు.. ఇక పరకామణి చోరీ కేసు వాళ్లకి పెద్ద విషయం ఎలా అవుతుంది? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని జగన్‌రెడ్డి వైఖరిపై మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం మీడియాతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. దేవుడు, ఆలయాల పవిత్రతపై జగన్‌కు లెక్కలేదని ఆగ్రహిస్తూనే.. జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలపై దాడేనని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సెంటిమెంట్‌ను సెటిల్ చేసుకుందామనడం ఘోరం. దొంగతనాన్ని తప్పుకాదని సమర్థించడం మరీ నేరం అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



2

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న దృశ్యం. 'ప్రజావేదిక'లో భాగంగా సావధానంగా ప్రజా సమస్యలు విని.. పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



పెట్టుబడుల సేకరణలో భాగంగా నాలుగురోజులు అమెరికా, కెనడా టూర్‌కు వెళ్లిన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ భారత కాలమానం ప్రకారం శనివారం అర్థరాత్రి డాలస్‌కు చేరుకున్నారు. మంత్రి లోకేష్‌కు ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. డాలస్‌లో తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొంటారు.

## మర్యాదపూర్వకంగా..



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పరిస్థితులు, పాలనా విధానం, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.



## ఆత్మ విశ్వాసం మన సొంతం

- ప్రపంచానికి భారత్ అతి పెద్ద చోదకశక్తి: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా మందగమనం నెలకొన్నవేళ భారత్ ఆర్థిక వృద్ధిలో శరవేగంగా దూసుకెళ్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన 8.2శాతం వృద్ధి.. ప్రపంచ ఆర్థికానికి మనమే చోదకశక్తి అని నిరూపిస్తోంది. భారత్ తనదైన ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. హిందుస్థాన్ టైమ్స్ శనివారం నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. "21వ శతాబ్దంలో నాల్గోవంతు గడచిపోయింది. ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూస్తోంది. ఆర్థికంగా, సాంకేతికంగా అవాంతరాలను ఎదుర్కొంటోంది. మరోవైపు యుద్ధాలు సవాళ్లను విసురుతున్నాయి. ఇలా పలు రూపాల్లో ప్రపంచం అనిశ్చితులను ఎదుర్కొంటోంది. ఇలాంటి సందర్భంలో ఓవైపు ప్రపంచమంతా మందగమనం గురించి మాట్లాడుతుంటే.. వృద్ధిలో మనం కొత్త అధ్యాయాలు లిఖిస్తున్నాం" అన్నారు. ప్రపంచమంతా అపనమ్మకంతో నిండిపోతుంటే.. భారత్ నమ్మకానికి మూలస్థంభంగా నిలుస్తోంది. ప్రపంచమంతా చీలిపోతుంటే.. భారత్ ఐక్యతకు వారధిగా నిలుస్తోందన్నారు.



## రూ.60 వేల కోట్లతో ప్రాజెక్టులకు రూపకల్పన

- కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరాం
- ఉత్తరాంధ్రకు అధిక ప్రాధాన్యం
- గత ప్రభుత్వంలో ఒక్క పైసా ఖర్చు లేదు
- కూటమి వచ్చాకే ఆ రంగానికి ప్రాధాన్యం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

6



## అభివృద్ధి నిలయంగా ఏపీ

4



5

## రూఫ్‌టాప్ సోలార్ పనులు వేగవంతం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశం

## గిరిజనులకు మరింత జీవనోపాధి

5

అడవిని నమ్ముకుని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలని, వారి ఆదాయ మార్గాలు పెరిగేలా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజంపై దృష్టి పెట్టాలని సూచించారు.




# అది.. భక్తుల మనోభావాలపై దాడి

- దేవుడు, ఆలయాల పవిత్రతపై జగన్‌కు లెక్క లేదు
- సెంటిమెంట్‌ను సెటిల్ చేసుకుందామనడం ఘోరం
- దొంగతనాన్ని తప్పుకాదని సమర్థించడం మరీ నేరం
- చుక్క పాలు లేకుండానే నెయ్యి సరఫరా చేసిన ఘనులు వీళ్లు
- నైతికతను పాతిపెట్టడమే.. వైసీపీల రాజకీయం
- జగన్ వైఖరిపై ధ్వజమెత్తిన సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): బాబాయ్ హత్యే వాళ్లకి చిన్న విషయమైనప్పుడు.. ఇక పరకామణి చోరీ కేసు వాళ్లకి పెద్ద విషయం ఎలా అవుతుంది? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని జగన్‌రెడ్డి వైఖరిపై మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం మీడియాతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు.

శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన జగన్, పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం ఘోరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ప్రశ్నించారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్మెంట్ అంటూ వ్యాఖ్యాలా? అని చంద్రబాబు ఆక్షేపించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తాను అంటూ సమాజానికి జగన్ ఏం చెప్తున్నారని నిలదీశారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు వెనక్కి కట్టాడు కదా, తప్పేముంది అని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నాడని చంద్రబాబు మండిపడ్డారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని గుర్తుచేశారు.

## దొంగలతో సెటిల్మెంట్ ఏంటి?




శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుందన్న చంద్రబాబు.. అలాంటి సున్నిత అంశాలను సెటిల్ చేశామని తేలిగ్గా మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? అని ప్రశ్నించారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లోను తీవ్ర ఆవేదన కనిపిస్తోందన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా అతని వ్యాఖ్యలను తప్పుపడుతున్నారని సీఎం స్పష్టం చేశారు. దేవుడి హుండీలో చోరీని సెటిల్ చేయటానికి జగన్ ఎవరని నిలదీశారు. కోట్లమంది భక్తులు విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా? అని ప్రశ్నించారు.

## చుక్క పాలు లేకుండానే నెయ్యి..

"చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీ డాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది" అని సీఎం గుర్తుచేశారు.

# విజ్ఞతలేని మాటలకు విలువలేదు

- పార్టీ నేతలతో సమావేశంలో చంద్రబాబు వ్యాఖ్య
- జగన్ మీడియా సమావేశాలపై ఎద్దేవా
- పార్టీ ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందంటూ సంతృప్తి



అమరావతి (చైతన్య రథం): సమీక్షలు, వన్ టూ వన్ భేటీల ద్వారా దాదాపు అందరు ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో కచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని గుర్తుచేశారు. శనివారం మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో 'ప్రజావేదిక' నిర్వహించిన చంద్రబాబు.. అనంతరం అందుబాటులోవున్న నేతలతో సమావేశమై... పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించారు. సమావేశంలో భాగంగా పార్టీ నేతలతో మాట్లాడుతూ.. 'ఆర్ఎస్ఎస్ ఎలాంటి పదవుల గురించి ఆలోచించకుండా నిస్వార్థంగా భాజపా కోసం పని చేస్తోంది. అదే తరహాలో ఐడియాలజీ ప్రకారం పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేసుకోవాలి' అని సూచించారు. అలాగే, స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్షిప్ సమ్మిట్ పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని పార్టీ నేతలతో చర్చించారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో కార్యక్రమం నిర్వహిద్దామన్నారు. జగన్ మూడు గంటలు ప్రెస్‌మీట్ పెట్టిన విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 'నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాంటి వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారని నేతలకు హితవుపలికారు. జగన్ అర్థంపర్థం లేని మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసినట్టు తెలిసింది.

# అంబేద్కర్ చిరస్మరణీయుడు

### వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): అణగారిన వర్గాల్లో చైతన్యం రగిలించిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళి అర్పిస్తున్నా. నేడు సమాజంలో పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే, వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే, వారు తగిన రక్షణ, గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం. అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందాం. రాజ్యాంగంలో హక్కులతోపాటు బాధ్యతలనూ పాటించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు.

## బడుగుల శ్రేయస్సే.. అంబేద్కర్

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు ఎక్స్‌పోస్టు పెడుతూ.."దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం కృషిచేశారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరం కృషి చేద్దాం" అని లోకేష్ పిలుపునిచ్చారు.

*టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం.. ప్రజావేదికలో భాగంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం కార్యాలయంలో అందుబాటులోవున్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సమావేశమై పార్టీ అంతర్గత అంశాలపై చర్చించారు.*







చైతన్యరథం

# దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా?

- 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా?
- జగన్‌రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): ఎన్టీఆర్ భవన్‌లో శనివారం మీడి యా సమావేశంలో జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా? కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా? అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన నాయకుడి గురించి మాట్లాడాల్సి రావడం బాధాకరం అయినా ప్రజల కోసం నిజాలు చెప్పే బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని మాఫియాలను పోషించి, దొంగల ముఠాతో రాష్ట్ర పరిపాలనను చేసిన వ్యక్తి కూటమి ప్రభుత్వ పనితీరుపై మాట్లాడటం హాస్యా స్పదంగా ఉందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో నైతిక వ్యవస్థ పూర్తిగా పతనమై ప్రజలు బతుకుజీవుడా అన్న స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మాఫియాలను పోషించారని, రాష్ట్ర వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని మంత్రి ఆరోపించారు. "దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుం దో జగన్ పాలనే నిదర్శనం" అని తీవ్రంగా దుయ్యభట్టారు. వెంకటేశ్వరస్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్‌ను తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత దిగజార్చారని, పరకామణి హుండీల్లో దోపిడీకి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యి తయారుచేశారని, ఇది ప్రపంచంలోనే తొమ్మిదవ వింత అని ఎద్దేవా చేశారు. రవికుమార్ కేసులో కేవలం 72 వేల రూపాయల చోరీ చేస్తే 14 కోట్లు ఎలా రాసిచ్చాడని ప్రశ్నించారు. వందల కోట్ల ఆస్తులను వైసీపీ నేతల పేరిట రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని ఆరోపించారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్ అని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమలను అక్రమార్జనకు ఆదాయ వనరుగా మార్చుకున్న జగన్మోహన్ రెడ్డి పేరు పలికిన పాపం చుట్టుకుంటుందేమో అని అన్నారు. రవికుమార్ ఆస్తులు వైసీపీ పెద్దల పేర్లకు ఎలా మారాయి? ఎవరి ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ జరిగింది? విదేశీ కరెన్సీ దోపిడీ సాక్ష్యాలున్న కేసులో నిందితుడితో ఎలా ఒప్పందం చేసుకున్నారు? అన్న అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వీడియో సాక్ష్యాలతో వందల కోట్ల స్వామివారి సొమ్ము దొంగతనం బయటపడితే చిన్న దొంగతనమని కొట్టిపారేసిన జగన్ దృష్టిలో పెద్ద దొంగతనం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలను దోచుకున్న వైసీపీ చివరికి దేవుడి హుండీని కూడా వదలలేదని పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసి, స్వామివారి ప్రతిష్టను దిగజార్చి, కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 12, 2024న టెండర్లు పిలిచింది.. మే 8న ఫైనల్ చేసింది.. మే 15న కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది కూడా వైసీపీనేనని వివరించారు. జూన్ 12 నుంచి సరఫరా మొదలై జూలై 16, 17న పంపించిన నెయ్యిలో నాణ్యత లోపాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పసిగట్టి చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఇంత పెద్ద కల్తీ జరిగాక కూడా జగన్ రెడ్డి దానిని చిన్న తప్పు అని చెప్పడం ఆశ్చర్యకరం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేసిన ఉదంతం జరగలేదని, ప్రపంచం మొత్తం నివ్వెరపోయిందని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజునుంచే డ్రగ్స్, లిక్కర్, ఎర్రచందనం, భూకబ్జా మాఫియాలు రాష్ట్రంలో పెట్రేగిపోతున్నాయని చెప్పినా ఎన్నడూ పట్టించుకోలేదని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేడు" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా దుయ్యభట్టారు. "ప్రజలను దోచారు, రాష్ట్రాన్ని దోచారు, చివరకు దేవుడ్ని కూడా వదలలేదు. ఇప్పటికైనా స్వామివారి ముందు క్షమాపణ చెప్పి పాపాలు తగ్గించుకోండి" అని మంత్రి సూచించా రు. మూడు రోజులకొకసారి మీడియా ముందుకు వచ్చి పార్టీ బతికే ఉందని చెప్పుకోవడం ప్రజలకు నవ్వు తెప్పిస్తోందని విమ ర్శించారు. తిరుమలలో జరిగిన అపచారాలు బయటపడిన రోజే చంద్రబాబు దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారని, దేవాలయాల ఆస్తుల రక్షణ, భక్తుల సౌకర్యం, ప్రసాదాల నాణ్యత, ఇవన్నీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా కొత్త విధానాలు రూపొందించామని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగించాం.. ఇప్పుడు తిరుమలలో భక్తులు ప్రశాం తంగా, నమ్మకంతో దర్శనం చేసుకుంటున్నారు.. ఇదే చంద్రబా బు దార్శనికత. ఇదే హిందూ దేవాలయాలపై ఆయనకున్న గౌరవమని పేర్కొన్నారు.

## హోమియో మందుల ధర 17శాతం తగ్గింపు

- ఈ ఏడాది కొనుగోళ్ల టెండర్‌లో రూ.2.21 కోట్లు ఆదా
- రెండు సార్లు పిలిచినా ఒక్క కేరళ సంస్థే బిడ్ దాఖలు
- ఆయుష్ ప్రతిపాదనలకు మంత్రి సత్యకుమార్ ఆమోదం

అమరావతి(చైతన్యరథం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదా పు రూ.14 కోట్ల మేరకు హోమియో మందులు కొనడానికి ఆయుష్ విభాగం ప్రతిపాదించింది. రెండు సార్లు టెండర్లు పిలిచి నా కేరళ ప్రభుత్వ సంస్థ ఒక్కటే స్పందించిందని, మందుల అవసరాల దృష్ట్యా కొనుగోలుకు అనుమతించాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌ను ఆయుష్ విభాగం అధికారులు కోరారు. దాంతో ఒకటే బిడ్ వచ్చినందున కోట్ చేసిన ధర సరసమైనదా లేదా అని పరిశీలించి బిడ్‌ను ఆమోదించాలని మంత్రి ఆదేశించా రు. మంత్రి ఉత్తర్వుల మేరకు సరఫరాదారుడితో చర్చించి కోట్ చేసిన ధర కంటే 16.88 శాతానికి తక్కువతో ఆయుష్ విభాగం ధరను నిర్ణయించింది. దీనివల్ల మొత్తం కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా అవుతుంది.



### టెండర్ ప్రక్రియ-ధరల నేపథ్యం

రూ.4 కోట్ల విలువ చేసే హోమియో మందుల కొనుగోలుకు ఆయుష్ విభాగం రెండు సార్లు టెండర్లు పిలవగా ప్రభుత్వరంగ సంస్థ 'కేరళ హోమియోపతిక్ కోపరేటివ్ ఆర్గనైజేషన్ మాత్రమే స్పందించింది. రెండవసారి వచ్చిన టెండర్ ధర సమంజసంగా ఉందా లేదా అని పరిశీలించాలని ఆదేశిస్తూ కొనుగోలుకు మంత్రి ఆమోదం తెలిపారు. ఫైనాన్షియల్ బిడ్ తెరచి చూసిన అధికారులు సింగిల్ బిడ్డర్ కోట్ చేసిన ధరపై విస్తృతంగా చర్చించారు. ఇదే కంపెనీ గతంలో కర్నాటకు, ఆంధ్రప్రదేశ్‌కు హోమియో మందు లు సరఫరా చేసిన ధరను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాం లో ఇదే కంపెనీ కర్నాటకు సరఫరా చేసిన ధర కంటే 13 శాతం అధిక ధరకు మన రాష్ట్రానికి సరఫరా చేసిందని గుర్తించారు. సరఫరాదారునితో విస్తృత చర్చలు చేసిన అనంతరం కోట్ చేసిన ధర కంటే 16.88 శాతం తక్కువకు హోమియో మందుల సరఫరాకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఇది కర్నాటక ధర కంటే 6.04 శాతం తక్కువ. 2023-24లో రాష్ట్రానికి సరఫరా చేసిర ధర కంటే కూడా 6 శాతం తక్కువ. వెరసి ఈ చర్యల ద్వారా రాష్ట్రానికి రూ.2.21 కోట్లు ఆదా అవుతుందని ఆయుష్ అధికారులు వివరించారు. సంవత్సరం పాటు అమలులో ఉండే ఈ కాంట్రాక్ట్ ధరతో రూ.14 కోట్ల విలువచేసే మందులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. హోమియో మందుల ధరలను భారీగా తగ్గించినందుకు ఆయుష్ విభాగం డైరెక్టర్ కొత్తమాసు దినేష్, ఇతర అధికారులను మంత్రి అభినం దించారు. రూ.14 కోట్ల విలువ చేసే 162 రకాల హోమియో మందులను 207 హోమియో వైద్యశాలలకు, 3 బోధానాసు పత్రులకు ఆయుష్ విభాగం అందజేస్తుంది

## సామాజిక రాజకీయ దార్శనికుడు అంబేద్కర్



- సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- వర్థంతి సందర్భంగా ఒంగోలులో నివాళి

ఒంగోలు(చైతన్యరథం): సమాజంలో అణగారిన వర్గాల హక్కుల సాధనకు, అంటరానితనం నిర్మూలనకు ఆర్ అంబేద్కర్ తన జీవితాంతం పోరాటం చేశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మంత్రి ప్రకా శం జిల్లా టంగుటూరు మండల తూర్పునాయుడు పాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఒంగోలులో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బి.ఎన్.విజయ్‌కుమార్, కలెక్టర్ పి.రాజాబాబుతో కలసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక రాజకీయ దార్శనికుడు అంబేద్కర్. అన్నివర్గాల ప్రజల ఐక్యత, హక్కులకు నిదర్శనం రాజ్యాంగం. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల సాధనకు, అంటరాని తనం నిర్మూలనకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది. నాడు విదేశీ విద్యకు పేరు మార్చి అంబేద్కర్‌ను జగన్ అవమానించారు. అంబేద్కర్ ఆలోచన, ఆశయాలక గుణంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

## 55 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ
## పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి(చైతన్యరథం): పట్టణంలోనే క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యమం త్రి సహాయ నిధి కింద 55 మంది లబ్ధిదారుల వైద్య ఖర్చుల నిమిత్తం రూ.49,44,687 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి నియోజకవర్గంలో రూ.7.30కోట్ల విలువైన చెక్కులను అందించినట్లు చెప్పారు. చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పు డూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర్‌బాషా, పి.మదన్‌మోహన్ రెడ్డి, గండికోట సుధాకర, మదన తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి నిలయంగా ఏపీ

- రాష్ట్ర అభివృద్ధే ఏకైక లక్ష్యంగా కూటమి కృషి
- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక
- గతంలో సమస్యలు వినే నాథుడే లేక ప్రజలు అవస్థలు
- నేడు ముఖ్యమంత్రి సహా మంత్రులంతా ప్రజల్లోనే..
- పని చేసే ప్రభుత్వంపై నిందలేస్తే సహించేది లేదు
- మచిలీపట్నం పార్టీ ఆఫీసువద్ద ప్రజావేదికలో మంత్రి కొల్లు హెచ్చరిక



మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్రాన్ని అభివృద్ధి కేంద్రంగా మలచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుని పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం ప్రజావేదిక నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాణం ద్వారా ప్రజలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ స్ఫూర్తిని కాపాడుకునేలా పని చేసినపుడు మాత్రమే అసలైన నివాళి అన్నారు.

గ్రీవెన్స్‌కు వచ్చిన పలువురి నుండి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటుగా వాటిని సకాలంలో పరిష్కరించడం కూటమి ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం. గత ఏడాది కాలంలో మచిలీపట్నం నియోజకవర్గంలో సుమారు 2264 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 90 శాతం పరిష్కరించామన్నారు. ఎక్కువగా ఇళ్ల నిర్మాణాలు, టిడ్కో ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులే వస్తున్నాయని, త్వరగా ఇళ్ల నిర్మాణం ద్వారా సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఇళ్ల నిర్మాణాలను గాలికి వదిలేయడంతోనే ఇప్పుడు ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోందన్నారు. నియోజకవర్గంలో 6000 ఇళ్ల నిర్మాణానికి హామీ ఇచ్చామని, వాటిని సాకారం చేసి చూపిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

గతంలో సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు తిప్పలు పడేవారు. సచివాలయంలో ఫిర్యాదు చేస్తే వాటిని స్థానిక వైసీపీ నేతలకు పంపించి వేధింపులకు పాల్పడ్డారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా.. ఎమ్మెల్యేలు, మంత్రులంతా ప్రజల్లోనే తిరుగుతున్నారు. ప్రతివారం గ్రీవెన్స్ నిర్వహించి సమస్యల్ని పరిష్కరిస్తున్నారు. సమస్యతో వచ్చిన ప్రతి ఒక్కరికి పరిష్కారం చూపించి పంపుతున్నామని కొల్లు స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల స్థితిగతుల్ని తల్లిదండ్రులకు వివరిస్తున్నాం. తల్లికి వందనం ప్రతి బిడ్డకీ అమలు చేశాం. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా నిలుస్తున్నాం. రైతులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాం. వర్షాల కారణంగా ఇబ్బందులు పడిన రైతులను కూడా ఆదుకున్నాం. భవిష్యత్తులో రైతులకు డ్రైయర్లు అందుబాటులో ఉంచబోతున్నాం. ప్రతి గింజనూ కొనుగోలు చేయడంతోపాటుగా, ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నా"మని కొల్లు వివరించారు.

"నిన్న జగన్ రెడ్డి నలుగురు సెలెక్టెడ్ జర్నలిస్టుల్ని పిలిపించుకుని సుమారు నాలుగు గంటలపాటు నాలుగు గోడల మధ్య ప్రెస్‌మీట్ పెట్టాడు. అసలు ఆ ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టాడో అతనికే తెలియాలి. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడు. ఇప్పుడు దొంగల్ని, కూనీకోర్లను వెనకేసుకు వస్తున్నాడు. తిరుమల వెంకన్నస్వామి వారికి చెందిన సొమ్ము కొట్టేస్తే చిన్న దొంగతనం అంటూ సమర్థిస్తున్నాడు. కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలు తీసిన వ్యక్తిని అమాయకుడు అంటున్నాడు. గంజాయి స్మగ్లర్లను చిన్న పిల్లలు అంటూ మాట్లాడుతున్నాడు. మనం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని ప్రయత్నిస్తుంటే.. జగన్ రెడ్డి మాత్రం అరాచకాలు చేయాలని, అకృత్యాలకు పాల్పడాలని రెచ్చగొడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"మచిలీపట్నాన్ని అభివృద్ధికి కేంద్రంగా మలిచేందుకు సాయశక్తులా శ్రమిస్తున్నాను. త్వరలోనే పోర్టును పూర్తి చేయబోతున్నాం. చిన్నాపురం-కమ్మవారి చెరువు రోడ్డు నిర్మాణాన్ని పున:ప్రారంభిస్తాం. విజయవాడ రోడ్డును రూ.2 కోట్లతో చేపట్టబోతున్నాం. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో కొత్త రోడ్ల పనుల్ని చేపట్టనున్నాం. బందరుకోట- గరాలదిబ్బ- పోలాటితిప్పలోని వంతెనల నిర్మాణానికి రీ ఎస్టిమేషన్స్ సిద్ధం చేసి పనులు చేపడతాం. రైల్వే లైన్ల గురించి కేంద్ర మంత్రితో చర్చలు జరుపుతున్నాం. మచిలీపట్నం పోర్టు నుండి రేపల్లె రైల్వే లైను పనులు చేపట్టేందుకు ఫీజుబిలిటీ నివేదిక సిద్ధమవుతోంది" అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

- కాలనీల్లో స్మశానాలకు ప్రభుత్వ భూములు లేకపోతే ప్రైవేట్ భూములు
- ఎస్సీ, ఎస్టీల గ్రామాల్లో సివిల్ రైట్స్ డే తప్పనిసరిగా నిర్వహించాలి
- అసంపూర్తిగా నిలిచిన అంబేద్కర్ భవనాల పూర్తికి నిధులు మంజూరు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఒంగోలు (చైతన్య రథం): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరితగతిన విచారణ పూర్తిచేసి నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసు కోవాలని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్‌లో జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో క్యాస్ట్ సర్టిఫికెట్లు లేని కారణంగా కేసులు విచారణ ఆలస్యమవుతోందని అధికారులు చెబుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అవసరమైన కుల సర్టిఫికెట్లను రెవెన్యూ అధికారులు వెంటనే విచారించి మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎస్టీ ఎస్టీ కాలనీలకు స్మశాన భూములు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కాలనీలకు స్మశాన భూములు ప్రభుత్వ భూములుంటే పరిశీలించాలని, లేకుంటే ప్రైవేట్ భూములను సేకరించాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. స్మశాన భూములకు



వెళ్లడానికి అవసరమైన దారి నిర్మించడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనుసంధానం చేసి మంజూరు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు నివసించే గ్రామాలలో సివిల్ రైట్స్ డేని తప్పనిసరిగా అధికారులు నిర్వహించాలని ఆయన చెప్పారు. సివిల్ రైట్స్ డే గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల అత్యాచార కేసుల బాధితులకు మానిటరింగ్ అమౌంట్ నిధులు కావలసిన మేర ఉన్నాయని ఆయన చెప్పారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు వెంటనే మానిటరింగ్ బెనిఫిట్ అందజేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో గతంలో మంజూరు చేసి అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనాలను నిర్మించడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిలిచిపోయిన అంబేద్కర్ భవనాల అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని ఆధునికరించడానికి 75లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు గృహనిర్మాణశాఖ ద్వారా గృహాలు మంజూరు చేయడానికి అవసరమైన భూము లు పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ గృహాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలను నిర్మించ డానికి రాబోయే రోజుల్లో చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలకు శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన చెప్పారు.

చైతన్యరథం

# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

- పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజంపై అవగాహన కల్పిస్తే ఆదాయం
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా తీర్చిదిద్దాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్‌కు ప్రోత్సహించండి
- ఉద్యానపంటలకు ఉపాధి హామీ అనుసంధానించాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



అమరావతి(చైతన్యరథం): అడవిని నమ్ముకుని బతికే గిరిజను ల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి.. వారి ఆదాయ మార్గాలు పెంచాలి..అందుకు తగ్గట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకుని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని సూచించారు. శనివారం అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్ధర్‌లతో పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గతంలో అల్లూరి సీతా రామరాజు జిల్లాకలెక్టర్‌గా పనిచేసి ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్‌గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం సత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్‌కుమార్‌లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశం పైనా చర్చించారు. పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా ముందుకు వెళు తోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తు న్నాయి. దీనిని అందిపుచ్చుకోవాలి. గిరిజన ప్రాంతా ల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకుని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్‌కు ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతో పాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తు లను సాగు చేసేలా ప్రోత్సహించాలి. నిత్యం గిరిజను లతో మమేకం కావడం, వారి ఆలోచనలను తోడ్పాటునిస్తూ వారికి సహాయం చేయడం మర్చి పోవద్దు.. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదు పాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి వారిని ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ను వారికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి..అధికారులు పరిశీలన చేయాలని సూచించారు.

### ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంచాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్‌లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీనివల్ల గిరిజ నులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుం ది. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లపుడూ ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## రూఫ్‌టాప్ సోలార్ పనులు వేగవంతం

- భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశం



అనంతపురం(చైతన్యరథం): ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్‌టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగ వంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించా రు. అనంతపురం కలెక్టరేట్‌లోని సమా వేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్య ఘర్ పథకం, అన్ని ఎన్ఆర్ఈడీసీఏపీ ప్రాజెక్టులు, వివిధ పథకా లపై సమీక్ష నిర్వహిం చారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ విని యోగదారులకు వచ్చే ఏడాది మార్చిలో గా ఫీజుబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పు న మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్‌ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎం కుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనుల ను పూర్తి చేయాలని సూచించారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదే విధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహా లకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్‌డీఎస్ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపా రు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్‌బాబు, ఎపీఎస్ పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్/ఐటీ) పి.అయూబ్‌ఖాన్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం.ఉమాపతి, ఏపీఎస్పీ డీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డీఆర్వో ఏ.మలోల, ఆర్డీవోలు కేశవనాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్పీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్‌క్యాప్ పీడీ శివశంకర్, డెవలప్‌మెంట్ అధికారి కిషోర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెలిగల్లుకు జలహారతి

రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వ్యాఖ్యానించారు.శనివారం అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టుకు మంత్రి మండిపల్లి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు,పార్టీ నేతలతో మాట్లాడుతూ. “సానుకూల వర్షాలతో రాష్ట్రంలో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ప్రతి ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ సామర్థ్యం పంటల సాగుకు అనుకూలంగా ఉంది. రైతాంగానికి పంట సాగుకు అవసరమైన సాయం ప్రభుత్వం చేస్తోందన్నారు. అనంతరం చేప పిల్లల పెంపకం కోసం ప్రాజెక్ట్‌నందు చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో మంత్రి మండిపల్లి పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్‌లో అమ్మాయిలకు 60.72% సీట్లు

- కన్వీనర్, యాజమాన్య కోటాల్లోనూ వీరిదే హవా
- గత రెండేళ్లలో కంటే 3.66 శాతం అధికం
- ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ముగిసిన ప్రవేశాలు
- మంత్రి సత్యకుమార్‌కు నివేదించిన ఆరోగ్య వర్సిటీ



అమరావతి(చైతన్యరథం): ఎంబీబీఎస్‌లో 60.72% అమ్మాయి లే ప్రవేశాలు పొందినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గత రెండేళ్లతో పోల్చితే 2025-26 విద్యా సంవత్సరంలో 3.66 శాతం అమ్మాయిల ప్రవేశాలు పెరిగాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలు ఇటీవల ముగిశాయి. వీటి వివరాలను విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి మంత్రికి సత్యకుమార్‌కు నివేదించారు. అందులో పేర్కొన్న ప్రకారం 2023-24లో 57.06%, 2024-25లో 57.96%, 2025-26లో 60.72% మంది చొప్పున అమ్మాయిలు ఎంబీబీఎస్‌లో చేరినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. అమ్మాయిల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రుల్లో వస్తున్న మార్పుకు సంకేతమని వ్యాఖ్యానించారు. పాఠశాల విద్య నుంచే అమ్మాయిలు నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పుస్తకాలతో మమేకమవుతున్నారని వ్యాఖ్యానించా రు. అందువల్లే వారికి నీట్‌లో వచ్చే ఉత్తమ ర్యాంకుల వస్తున్నా యని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే మెజార్టీ సీట్లు దక్కించు కుంటున్నారని పేర్కొన్నారు. 2024-25తో పోల్చితే అబ్బాయిల ప్రవేశాలు 3.66% తగ్గాయని గుర్తుచేశారు.

### యాజమాన్య కోటాలోనూ వారే అధికం

కన్వీనర్ కోటాలోనే కాకుండా.. యాజమాన్య కోటాలోనూ అమ్మాయిలే ప్రవేశాలే అధికంగా ఉండడం గమనార్హం. 2025-26 విద్యా సంవత్సరంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 6,430 ఉన్నా యి. ఇందులో కన్వీనర్ కోటా కింద అమ్మాయిలు 2,617, అబ్బా యిలు 1,638 చొప్పును సీట్లు దక్కించుకున్నారు. ఇదేవిధంగా యాజమాన్య కోటాలో అమ్మాయిలు 1,287, అబ్బాయిలు 888 మంది చొప్పున ప్రవేశాలు పొందారని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి వివరించారు. దీని ప్రకారం కన్వీనర్ కోటాలో 61. 50%, మేనేజ్‌మెంటు కోటాలో 59.17% చొప్పున అమ్మాయిలు సీట్లు దక్కించుకున్నారు.

**విద్యా సంవత్సరాల వారీగా సీట్ల భర్తీ వివరాల పట్టిక**

| విద్యా సంవత్సరం | మొత్తం సీట్లు | అబ్బాయిలు | అమ్మాయిలు |
|---|---|---|---|
| 2023-24 | 6,028 | 2,589 (42.94%) | 3,439 (57.06%) |
| 2024-25 | 6,030 | 2,537 (42.04%) | 3,498 (57.96%) |
| 2025-26 | 6,430 | 2,526 (39.28%) | 3,904 (60.72%) |

# రూ.60 వేల కోట్లతో ప్రాజెక్టులకు రూపకల్పన

- కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరాం
- ఉత్తరాంధ్రకు అధిక ప్రాధాన్యం
- గత ప్రభుత్వంలో ఒక్క పైసా ఖర్చు లేదు
- కూటమి వచ్చాకే ఆ రంగానికి ప్రాధాన్యం
- జున్ నాటికి 75 శాతం ఆఫ్ షోర్ పనులు
- ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




శ్రీకాకుళం(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జిల్లా లోని ప్రాజెక్టులకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొనగా ప్రాజెక్టుల వారీగా పలు అంశాలపై సుదీర్ఘం గా చర్చ సాగింది. రబీ సీజన్‌లో వరి పంట సాగుకు తగినంత నీరు అందకపోవడంతో, ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకో వాలని మంత్రి రైతులకు సూచించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఉన్న 'నీరెజీ బ్యారేజీ' మినహా ఇతర ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. వంశధార, నాగా వళి అనుసంధానం, వంశధార ప్రాజెక్టు నిర్మాణ పనులు, ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొంత మంది గుత్తేదారులు పనులు ఆలస్యం చేసినప్పటికీ వారితో మాట్లా డి పనులు తిరిగి ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో వంశధార రైట్ కెనాల్‌పై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మినహా ఇతర ప్రాజెక్టులకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు అవస రమైన నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జూన్ నాటికి ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పనులను 75 శాతం పూర్తి చేస్తా మని అన్నారు. నారాయణపురం ఆనకట్ట ఆధునికీకరణకు గడచిన ప్రభుత్వంలో నిలిచిపోయిన జైకా నిధులను తిరిగి పునరుద్ధరిం చుకుని పనులు మొదలుపెట్టామని చెప్పారు. పూర్వోదయం పథ కం కింద రూ.60 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరామని, అందులో ఉత్తరాంధ్రకు అత్య ధిక ప్రాధాన్యం లభించిందని తెలిపారు. జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇది మంచి అవకాశం అని మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే కాకుండా, హిర మండలం రిజర్వాయర్ నుంచి ఏడు నియోజక వర్గాలకు తాగునీరు అందించే ప్రాజెక్టును ప్రభుత్వం ఆమోదించిం దని, ప్రస్తుతం ఇచ్ఛాపురం-పలాస నియోజకవర్గాలకు తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. పాటపటం ప్రాంతంలో పనులు జరు గుతున్నాయని, టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల్లో ఇంటింటికీ కుళాయిలు అమర్చడానికి రూ.1200 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. షట్టర్ల సమస్యపై అధికారులతో చర్చించి నట్లు, అవసరమైన చోట్ల కొత్త షట్టర్లు ఏర్పాటు చేయడానికి ప్రభు త్వం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి గండ్లను గుర్తించాలని ఆదేశించారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని నీటి సంఘాల చైర్మన్లు కోరారు. తోటపల్లి లైనింగ్ పనులు, ఆఫ్‌షోర్, మహేంద్రతనయ, వంశధార రెండో దశ పను లకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, శ్రీకాకు ళం ఎమ్మెల్యే గొండు శంకర్, వంశధార ప్రాజెక్టు చైర్మన్ ఎ.రవీంద్రబాబు, నరాయణపురం ప్రాజెక్టు చైర్మన్ సనపల డిల్లీరావు, ఆర్డీవోలు కె.సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, వంశధార డిప్యూటీ కలెక్టర్ జి.జయదేవి, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, ఈఈ లు, నీటి సంఘాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

---

# దివ్యాంగులకు 'ఇంద్రధనుస్సు'
# కొత్త దిశ.. అవకాశాల వెలుగులు



దివ్యాంగుల జీవన ప్రమాణాలను అధిగమించేట్టు, స్వావలంబనతో ముందుకు నడిపేట్టు, గౌరవంతో జీవితాన్ని గడపేలా చేయడం ఏ ప్రభుత్వానికైనా మానవతా ధర్మం. కానీ చాలా అరుదుగానే ఏదైనా ప్రభుత్వం ఈ వర్గం కోసం ప్రత్యేక దృష్టితో, సమగ్ర ఆలోచనతో, కర్తవ్య భావనతో ముందుకొస్తుంది. ఆ అరుదైన సందర్భాల్లో ఒకటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తున్న దిశ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలోనూ దివ్యాంగుల సంక్షేమాన్ని అభివృద్ధి కార్యక్రమాల కీలక భాగంగా చూశారు. ఇప్పుడు ఆయన మళ్లీ అదే దారిలో మరింత సుస్పష్టమైన, మరింత ప్రతీకాత్మకమైన సంకల్పాన్ని ప్రకటించారు. 'ఇంద్రధనుస్సు' పేరిట దివ్యాంగుల కోసం తీసుకొస్తున్న ఏడు వరాలు, పరిపాలన దృష్టిలోనూ, సామాజిక న్యాయపరంగా కూడా, అరుదైన పరిపాలనా నిర్ణయాలుగా నిలుస్తాయి.

### 'ఇంద్రధనుస్సు'.. సంపూర్ణ అనుసంధానం, సమగ్ర గౌరవం

ప్రతి రంగంలో సమగ్ర అనుసంధానం, ప్రతి జీవితంలో గౌరవం, ప్రతి వ్యక్తిలో ప్రేరణను నింపే ఉద్దేశంతో ఈ పథకాల రూపకల్పన జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి చిన్న చర్యలే కాదు, పబ్లిక్ సెక్టార్ సంస్థలు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థల్లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేసే నిర్ణయం మాత్రం పరివర్తనాత్మకమైనది. ఇది పెద్ద మనసుతో ఇచ్చే సహాయం కాదుబీ ఇది అవకాశాల సమాన హక్కును గుర్తించే ప్రజాస్వామిక నిర్ణయం. ఎన్నికల్లో దివ్యాంగ ప్రతినిధులు గెలవకపోతే వారి కోసం 'ఎక్స్‌అఫీషియో మెంబర్‌షిప్' ఏర్పాటు చేయడమూ, వారిని ప్రజాసేవలోకి, రాజకీయాల్లోకి దారితీయడానికి ఉన్న స్పష్టమైన సంకల్పమే.

### స్వయం ఉపాధి, నైపుణ్యాలు.. సమర్థతకు ప్రభుత్వ భరోసా

దివ్యాంగుల కోసం ప్రత్యేక ఆర్థిక రాయితీ రుణ పథకాన్ని పునరుద్ధరించడం, దానికి రూ.19 కోట్ల ఖర్చు కేటాయించడం ఒక చిన్న బడ్జెట్ అంశం కాదుబీ అది వారి స్వయం ఉపాధి ప్రయాసలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే ఆధారం. క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను శాప్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం, వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం బాపట్లలో ప్రత్యేక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం వంటి నిర్ణయాలు ఈ వర్గం యువతకు దిశ చూపే ప్రాయక్తిక చర్యలు. విద్యార్థులకే కాకుండా ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే దివ్యాంగులకు అక్కడికక్కడే సామాజిక భద్రతా పింఛన్లు అందించే కొత్త వ్యవస్థ ఈ వర్గం ఎదుర్కొంటున్న అనేక చిన్న కానీ కీలకమైన సమస్యలను పరిష్కరిస్తుంది.

### దివ్యాంగానుకూల మౌలిక వసతులు.. భవిష్యత్ తరాలకు నిర్మాణాత్మక పెట్టుబడులు

అమరావతితోపాటు అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా 'దివ్యాంగ భవన్'లను ఏర్పాటు చేయడం, కొత్త రాజధానిని పూర్తిగా దివ్యాంగానుకూల నగరంగా మలచడం వంటి సంకల్పాలు ప్రమాదంలో ఉన్న ఒక సమాజం కోసం దీర్ఘకాలిక విధానస్థాయిలో తీసుకోవా ల్సిన భవిష్యత్ నిర్మాణాత్మక చర్యలు. ఇవి కేవలం సంక్షేమ నిర్ణయాలు కాదుబీ ఇవి సామాజిక అగ్రహారా నిర్మాణానికి, సమగ్ర సమాజ నిర్మాణానికి పునాది.

### దేశానికి దిక్సూచి.. నేషనల్ డిజేబులిటీ స్పోర్ట్స్ స్టేడియం

విశాఖలో 23 ఎకరాల్లో నిర్మించనున్న నేషనల్ సెంటర్ ఫర్ డిజేబులిటీ స్పోర్ట్స్ స్టేడియం మాత్రం ఈ రాష్ట్రం మాత్రమే కాదు, దేశం మొత్తానికి ఒక ప్రమా ణంగా నిలుస్తుంది.

క్రీడల్లో ప్రతిభ చూపే దివ్యాంగు లకు ఇది ఒక అసాధారణ వేదిక. రెట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ, ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలు, వీల్‌ఛైర్లు వంటి అవసరమైన వస్తువులను వేలాది మందికి చేర్చడం సంక్షేమం మాత్రమే కాదుబీ ఇది వారి జీవనసౌలభ్యం కోసం చేస్తున్న పెట్టుబడి.

### ఉపాధి అవకాశాల విస్తరణ.. వ్యవస్థలో లోటుపాట్లను భర్తీ చేసిన నిర్ణయాలు

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన అడుగులు వేసింది. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గడువు పొడిగించడం, మెగా డీఎస్సీ ద్వారా 2260 స్పెషల్ ఉపాధ్యాయుల నియామకంతో వ్యవస్థలోని లోటుపాట్లను పూడ్చింది. ఈ నిర్ణయాలు తక్షణ ఫలితాలకే కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా లాభపడేలా తీసుకున్న అడుగులు.

### దివ్యాంగ పింఛన్లలో కొత్త ప్రమాణం.. అభివృద్ధిని కొలిచే కొత్త కొలమానం

దివ్యాంగ పింఛన్ల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త ప్రమాణాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఎన్టీఆర్‌తో ప్రారంభమైన ఈ ప్రయాణాన్ని చంద్రబాబు గారు రూ.200 నుంచి నేటి రూ.6 వేల వరకు దశలవారీగా పెంచడం, ప్రస్తుతం ఏడాదికి 7.68 లక్షల మందికి రూ.6 వేల కోట్లు వ్యయం చేయడం దేశంలో మరే రాష్ట్రంలోనూ కనిపించని సంకల్పం. ఇది ఖర్చు కాదుబీ ఇది సమాజానికి తిరిగి ఇస్తున్న ప్రభుత్వ బాధ్యత.

### వైసీపీ హయాంలో నిర్లక్ష్యం.. సామాజిక న్యాయానికి విరుద్ధం

ఈ అన్ని నిర్ణయాల పక్కన గత ప్రభుత్వం వైఖరి కూడా తప్పనిసరిగా ప్రస్తావించాల్సిందే. వైసీపీ హయాంలో దివ్యాంగులకు ఒక్క ముఖ్య కార్యక్రమ మూ చేపట్టలేదు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని కూడా ఒక్కసారి నిర్వహించకపోవడం వారి అభివృద్ధి పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుంది. ఏ రూపాయి సహాయం చేయలేకపోయినప్పటికీ, దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు జరిగిన విషయం ప్రజాస్వామిక విలువలకు మచ్చ వేసింది.

### సమానత్వం, స్వావలంబన, గౌరవం పునాదులపై 'ఇంద్రధనుస్సు'

ఇప్పటికే ప్రకటించిన 'ఇంద్రధనుస్సు' వరాలు ఒక పరిపాలనా ప్రకటన మాత్రమే కాదు. అవి ఒక దృఢ నిశ్చయం. సంక్షేమం, స్వావలంబన, అంగీకారం, గౌరవం ఈ నాలుగు స్థంభాలపై నిలబడిన కొత్త విధానం దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగుల్ని నింపబోతోందని స్పష్టంగా కనిపిస్తుంది. సామాజికం గా బలమైనవర్గాలు అభివృద్ధి చేరువ చేయగలుగు తాయి. కానీ సహాయం అత్యవసరంగా అవసరమయ్యే వర్గాలకు సహకారం అందిస్తేనే ఒక రాష్ట్రం అభివృద్ధి పొందుతుంది. ఆ దిశగా ఈ ప్రభుత్వ ప్రయత్నం ఒక ప్రమాణం, ఒక దారి, ఒక దిశ చూపే నిర్ణయం.

### ముగింపు: అవకాశాలు కలగాలి, ఆశలు కాదు.. అదే నిజమైన పరిపాలన

దివ్యాంగులు పండుగలా జీవించాలి. వెలుగులా విలువలతో నిలవాలి. ఆశను మాత్రమే కాదు అవకాశాలనూ అందుకోవాలి అనేది ఈ ప్రభుత్వ ధ్యేయం. ఇదే నిజమైన సమానత్వం. ఇదే నిజమైన ప్రజాస్వామ్యం. ఇదే నిజమైన పరిపాలన!

**- సాయి కల్యాణ్, అనలిస్టు**

## మాంచో ఫెర్రర్‌కు హ్యాపీ బర్త్ డే ఐటీ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్య రథం): పేదల జీవితాల్లో వెలుగు, చికిత్సతో స్వస్థత పొందిన రోగుల పెదవులపై చిరునవ్వు, విద్యా కాంతులు, క్రీడా వికాసం, ఉపాధి మార్గాలు, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారతకు చిరునామాగా మారిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డీటీ) డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌కు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "స్వచ్ఛమైన తెలుగు భాషతో, అచ్చమైన అనంతపురం వాసిగా మనలో ఒకరిగా కలిసిపోయిన మాంచో ఫెర్రర్ ఆయురారోగ్య, ఆనందాలతో వందేళ్లు వర్థిల్లాలి. ఆర్డీటీ మానవత్వపు సేవా ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తుల మృతి కలచివేసింది

### రామేశ్వరం ప్రమాదంపై మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్య రథం): తమిళనాడులోని రామేశ్వరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందడంపై విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. 'దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న భక్తుల మృతి నన్ను తీవ్రంగా కలచివేసింది. రోడ్డు ప్రమాదంలో భక్తుల దుర్మరణం బాధాకరం. ప్రమదాంలో క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

## భారత క్రికెట్ జట్టుకు ఏసీఏ తరఫున జ్ఞాపికలు

- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్‌లకు అందజేత
- ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్‌బాబు







వైజాగ్ (చైతన్య రథం): విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐటీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో మూడో వన్డేలో తలపడేందుకు వచ్చిన భారత క్రికెట్ జట్టుకు ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్‌బాబు స్వాగతం పలికారు.

అనంతరం సీనియర్ ప్లేయర్, ఓపెనర్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్‌లకు ఏసీఏ తరుపున జ్ఞాపికలు అందజేశారు.

కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీవోవో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్‌లతోపాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి కూటమి పెద్ద పీట

- గ్రామగ్రామానికీ ప్రభుత్వ వైద్య సేవలు
- స్పష్టం చేసిన ఇంధన మంత్రి గొట్టిపాటి



అద్దంకి (చైతన్య రథం): పేదల వైద్యానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. చిలకలూరిపేటలోని క్యాంప్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు శనివారం ముఖ్య మంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎంఆర్‌ఎఫ్ కింద కోట్లాది రూపాయిలతో పేదల జీవితాలకు అండగా నిలిచిందన్నారు. దీంతో సామాన్యులు కూడా నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు. దీనితో పాటు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మారుమూల చిన్న గ్రామాలలోనూ సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్ని వ్యవస్థలతో పాటు వైద్య వ్యవస్థనూ గత వైసీపీ పాలకులు భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు.

### మంత్రికి విద్యార్థినులు పుష్పగుచ్చాలు

అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు వేలాది సైకిళ్లను దాతల సహాయంతో ఉచితంగా అందిస్తున్న మంత్రి గొట్టిపాటికి విద్యార్థుల సర్ ప్రైజ్ ఇచ్చారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేసి నియోజకవర్గంలో పలు పరామర్శలకు వెళ్తున్న సమయంలో మంత్రి వాహనాన్ని మార్గ మధ్యంలో విద్యార్థులు నిలిపి... కొందరు విద్యార్థినిలు మంత్రికి పుష్పాలను అందించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దూరాభారంతో పాటు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని సార్లు తరగతులకు గైర్హాజరవుతున్నామని, సైకిళ్లు అందుబాటులోకి రావడంతో తమ హాజరు శాతంతో పాటు మార్కులు కూడా మెరుగయ్యాయని మంత్రి గొట్టిపాటికి వివరించారు. దీనితో మంత్రి గొట్టిపాటి కూడా సదరు విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని వారిని ఆశీర్వదించారు.


## విజయనగరం వాసుల మృతి బాధాకరం

- మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): తమిళనాడు రామేశ్వరంసమీపంలో రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లాకు చెందిన నలుగురు మృతిచెందడంపై మంత్రులు ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శబరిమలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఇటువంటి ప్రమాదం జరగడం బాధాకరమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించేలా చర్యలకు వేగవంతం చేయాలని ఆదేశించారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యం సదుపాయాలు కల్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి: మండిపల్లి

తమిళనాడు రామేశ్వరంలో రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. దైవదర్శనం కోసం బయలు దేరిన భక్తులు మృతిచెందడం మనసును కలచివేసిందని పేర్కొన్నా రు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని తమిళనాడు అధికారులతో మంత్రి సమన్వయం చేశారు. యాత్రల సమయంలో రాత్రి ప్రయా ణాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

తమిళనాడు రామేశ్వరంలో రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వాసుల మృతి మనసును కలచివేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగై న చికిత్స అందించాలని తమిళనాడు అధికారులతో చర్చించారు.

## సంప్రదాయాన్ని కాపాడుకుందాం

- రాష్ట్ర ప్రజలకు మంత్రి జనార్ధన్ రెడ్డి పిలుపు
- ఒంగోలు జాతి ఎద్దుల రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం



బనగానపల్లె (చైతన్య రథం): మరుగున పడుతున్న జాతి సంప్రదాయాలను, సంప్రదాయ క్రీడలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంటుందని ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగువారి సాంప్రదాయ క్రీడల్లో ఎద్దుల పోటీలు ఒకటి అంటూనే.. మరుగున పడుతున్న సాంప్రదాయ క్రీడలను పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. అల్వకొండ క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలం మక్కమల్ల గ్రామానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ.. "ఎద్దుల పోటీలను ఇంత భారీఎత్తున నిర్వహించడం సంతోషం. ప్రస్తుత కాలంలో ఎద్దుల పోషణ –నిర్వహణ సామాన్య విషయం కాదు. కష్టంతో కూడుకున్న వ్యవహారం. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి జాతి ఎద్దు పోషణతో పరిరక్షిస్తున్న రైతులకు ప్రత్యేకంగా అభినందనలు. రైతులకు గౌరవం, గుర్తింపు తెచ్చేలా పోటీలు నిర్వహించడం సంతోషదాయకం" అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జనార్ధన్ రెడ్డి.. రాతిదూలం బండ లాగుడు ఎద్దుల పోటీలను ప్రారంభించారు. అనంతరం రైతన్న మాదిరి తలపాగా చుట్టి.. స్వయంగా ఎడ్లను తోలారు. కార్యక్రమంలో ఒంగోలు జాతి ఎద్దులను పోషిస్తున్న రైతులను సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన కాశీ రెడ్డి నాయన భక్తులు, ప్రజలు, రైతులు, యువత.. ఎద్దుల పోటీలను తిలకించి ఆనందించారు.

# విశ్వమే గర్వించదగ్గ మానవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

● నివాళులర్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అంబేద్కర్ చిత్రం పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ అత్యున్నత సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజల హక్కులు, అవసరాలను బలంగా ప్రతిబింబించేలా ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడిగా మంత్రి అభివర్ణించారు. భారతదేశంలో అణగారిన వర్గాల సమానత్వం, సామాజిక న్యాయం స్థాపన కోసం జీవితాంతం పోరాడిన స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం అంబేద్కర్‌దేనని పేర్కొన్నారు. అంటరానితనాన్ని అంతమొందించేందుకు ఆయుధంలా ఉపయోగించిన ధైర్యం, దురహంకారాన్ని ఎదుర్కొంటూ నిజం కోసం నిలిచిన గొంతు అంబేద్కర్‌దేనని మంత్రి గుర్తుచేశారు. న్యాయశాఖ మంత్రిగా సామాజిక- ఆర్థిక సంస్కరణలకు ఆయన చేసిన కృషి ఈ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉందన్నారు. న్యాయవేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా, దూరదృష్టి కలిగిన దార్శనికుడిగా నవభారత నిర్మాణానికి అంబేద్కర్ వేసిన బాటలు అపూర్వమని అచ్చెన్నాయుడు అన్నారు. సర్వసమానత్వం, సామాజిక సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుని స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు గౌతు శిరీష, గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ క్రికెట్ స్టేడియంలో ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఆవిష్కరణ



విశాఖపట్నం (చైతన్యరథం): క్రికెట్ అభిమానుల ఉత్సాహానికి వేదికైన ఏసీఏ-వీడీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియమ్ను శనివారం భారత్-దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ సందర్భంగా సరికొత్త పర్యావరణ సందేశానికి కేంద్రంగా మారింది. స్టేడియం ఆవరణలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ), స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్యం, జీవీఎంసీ సహకారంతో కలిసికట్టుగా ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశాయి. ప్లాస్టిక్ రహిత నగరాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంతో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమంపై అవగాహన పెంచేందుకు ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ను ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ సెల్ఫీ పాయింట్‌లో ఫోటో దిగారు. ప్లాస్టిక్ రహిత నగరాన్ని నిర్మించడం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, వారిని ఆ దిశ ప్రేరేపించడమే ఈ ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు తెలిపారు.

# కిరాయి మనుషులతో వైసీపీ కోటి సంతకాలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రతిష్టాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతోపాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాథ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్గా నియమించిన గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువు లోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం తర్వాత రాజమండ్రి సిటీకే ఎక్కువ కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు సాధించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. జీవకారుణ్య సంఘంలో ఉన్నవారికి ఏమి అవసరమో వాటినే దాతలు అందచేసేలా చూడాలని ఆయన సూచించారు. వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఉనికి కోల్పోతున్న వైసీపీ కోటి సంతకాల సేకరణకు కిరాయి మనుషులను తెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము చేసే పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తుచేశారు. చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన : మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత,గొప్ప సంఘ సంస్కర్త, న్యాయ నిపుణుడు, ఆర్థిక వేత్త, జ్యూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక కార్యకర్తగా, దళిత ప్రజలు హక్కుల కోసం పోరాడిన యోధుడు, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, భారత దేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, ఆయన బౌద్ధమతంలోకి మారి దళిత బౌద్ధ ఉద్యమానికి మార్గ దర్శకత్వం వహించారని, అందుకే అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారని నాగ జగదీష్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషిచేసి సమాజ సేవలో ఉండాలని నాగ జగదీష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ బుద్ధ భువనేశ్వరరావు పోలిమేర నాయుడు సాలాపు నాయుడు శ్రీకాకుళం గణపతి బర్నికాన శ్రీనివాసరావు దాడి వేణు సన్నికంటి పవన్ కుమార్ కొండపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సేవలు అభినందనీయం



దెందులూరు (చైతన్యరథం): "ఉపాధిగా మాత్రమే భావించకుండా అంగన్వాడీలు తమ సేవలను ఎంతో అంకిత భావంతో నిర్వర్తించటం అభినందనీయమని - బాలల సంరక్షణ, పౌష్టికాహార పంపిణీలో సదరు సిబ్బంది మరింత చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు నియోజకవర్గం పెదపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోనీ 18 "మినీ" అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిన నేపథ్యంలో సంబంధిత 18 అంగన్వాడీ కేంద్రాల సిబ్బందికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఉత్తర్వులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాలల మహిళల సంరక్షణ విభాగాల అభివృద్ధికి, అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అదేవిధంగా పెదపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 18 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం ద్వారా సిబ్బందికి వేతనాలు పెరగడంతో పాటు సహాయక సిబ్బందిని కూడా నియమించుకునే వెసులుబాటు కలుగుతుందని తద్వారా స్థానిక బాలలకు మహిళలకు సంక్షేమానికి మరింత మేలు కలిగేలా దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఫాతిమున్నిసా బేగం సహా పలువురు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమసమాజ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్



కాకినాడ (చైతన్యరథం): భారత రాజ్యాంగ నిర్మాత, సమసమాజ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ భీమరావ్ రామ్‌జీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు , కాకినాడ టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ... "సమ సమాజ స్థాపన కోసం, పేద వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని భారతదేశ చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఆయన సేవలు అజరామరం," అని ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు మాట్లాడుతూ... పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.సమాజంలో వెనుకబడిన వర్గాలకు కూడా హక్కులు ఉంటాయని, వాటి ద్వారానే రాజ్యాధికారం పొందవచ్చని అంబేద్కర్ బలంగా విశ్వసించి, రాజ్యాంగ రూపకల్పనకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

# ఇండియా X సౌతాఫ్రికా క్రికెట్ మ్యాచ్ వీక్షించిన మంత్రులు, ఎంపీలు



విశాఖపట్నం (చైతన్యరథం): ఏసీఏ -వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య శనివారం జరిగిన మూడో వన్డే మ్యాచ్ ను రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనిత, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, విశాఖపట్నం ఎంపీ ఎమ్.భరత్ కుమార్, టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి వీక్షించారు. వీరికి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం వీరంతా కలిసి మ్యాచ్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ప్రభుత్వ వైద్యశాలకు మహర్దశ

◆యార్లగడ్డ కృషితో కోల్ ఇండియా రూ.2.36 కోట్లు నిధులు మంజూరు



గన్నవరం (చైతన్యరథం): పేద ప్రజలకు ఉపయోగపడే గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి వివిధ సంస్థల నుంచి నిధులు సమీకరించడంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కృషి ఫలించింది. గన్నవరం ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గాను ఈ వైద్యశాలకు నిధులు తెచ్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ భావించారు. ఎమ్మెల్యే పదవి చేపట్టినప్పటిన వెంటనే ఈ వైద్యశాల అభివృద్ధికి నిధుల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖను సంప్రదించగా నిధుల కొరత ఉందని ప్రతిపాదనలు పంపిస్తే ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల జాప్యం జరుగుతుందని భావించిన యార్లగడ్డ వివిధ కార్పొరేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపి సిఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఆయన చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు కొలిక్కి వచ్చాయి. ఈ మేరకు కోల్ ఇండియా సంస్థ చైర్మన్ పోలవరపు ప్రసాద్‌ను కలిసి సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి వైద్యశాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రసాద్ పదవీవిరమణకు రెండు రోజుల ముందు రూ.2.25 కోట్ల నిధులను గన్నవరం సామాజిక వైద్యశాల అభివృద్ధికి కోల్ ఇండియా సిఎస్ఆర్ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో గన్నవరం సామాజిక వైద్యశాలలో కొత్తగా నాలుగు ఓపి రూములు నిర్మాణానికి రూ.60 లక్షలు, రక్త నిల్వ గది రూ.15 లక్షలు, ఆఫీసు రూమ్ రూ.12 లక్షలు, ఎమర్జెన్సీ రూమ్ రూ.15 లక్షలు, బయో మెడికల్ వేస్ట్ రూమ్ రూ.10 లక్షలు, పోస్టుమార్టం గది రూ.6 లక్షలు, ఎన్బిఎస్యు రూ.12 లక్షలు, సిపాప్ ఫర్ న్యూ బోర్న్ రూ.2.91 లక్షలు, ప్లంబింగ్ పనులకు రూ. 5లక్షలు, రూ.7 లక్షల ఖర్చుతో విద్యుదీకరణ పనులతోపాటు అధునాతన డెంటల్ చైర్ రూ.3 లక్షలు, అల్ట్రాసౌండ్ మిషన్, స్టాఫ్ నర్స్, హెడ్ నర్స్, డ్యూటీ డాక్టర్స్, ఫిజియోథెరపీ, లేబర్ తదితర గదుల నిర్మాణం, వైద్యచికిత్సలకు అవసరమైన అధునాతన వైద్య పరికరాల ఏర్పాటుకు ఈ రూ.2.25 కోట్ల నిధులను వెచ్చించనున్నారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి వైద్యశాలకు నిధులు మంజూరు చేసిన చైర్మన్ పోలవరపు ప్రసాద్‌కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు.

## కోవూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

### వైద్య సిబ్బంది హాజరు, పేషంట్లకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే ప్రశాంతి ఆరా



కోవూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శనివారం రాత్రి 7 గంటలకు కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆకస్మిక తనిఖీ చేసేందుకు రావడంతో ఆసుపత్రి సిబ్బంది కంగారు పడ్డారు. నైట్ షిఫ్ట్‌లో ఉండాల్సిన డాక్టర్లు, నర్సులు ఉన్నారా లేరా అని ఆమె ఆరా తీశారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా ఉన్న వారికి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్లో సిబ్బంది హాజరుపై ఫిర్యాదు రావడంతో ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు ఆమె తెలిపారు. 10 మంది ఇన్ పేషెంట్లు ఉన్నారని, నైట్ షిఫ్ట్‌లో ఉండాల్సిన సిబ్బంది కూడా విధులకు హాజరై ఉన్నారని ఆమె పేర్కొన్నారు. హైవేకి దగ్గరగా ఉన్న హాస్పిటల్ కావడంతో ఎమర్జెన్సీ కేసులు వస్తుంటాయని నైట్ షూట్‌లో ఉండాల్సిన డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆమె డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. హాస్పిటల్ మౌలిక వసతుల కొరత గురించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కోవూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ గురించి తెలుసుకొని స్థానికులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన అంబేద్కర్

ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం: మాజీ మంత్రి దేవినేని ఉమ



విజయవాడ (చైతన్యరథం): భారత రాజ్యాంగ శిల్పి, సమాజ సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్థానిక నాయకులతో కలిసి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి, సమాజానికి అందించిన సేవలు అపారమైనవని, నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది వేసిన ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చూపిన విజన్ ప్రతి భారతీయునికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, హక్కులు కల్పించిందని.. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని కోరారు. ప్రతి పౌరుడు అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరిస్తే ప్రగతిశీల భారతదేశం నిర్మాణం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఇల్లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి

### విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారంతో ముగుస్తుందని వినుకొండ నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు అర్హులైన ప్రతి ఒక్క పేదవానితో దరఖాస్తులు చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు కూటమి ప్రభుత్వం "అందరికీ ఇల్లు" పథకాన్ని అమలు చేసి సొంత ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివేషణ స్థలాన్ని కేటాయిస్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 2.50 లక్షల వరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని, అర్హులైన పేదలు గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసేందుకు సచివాలయాలకు వెళ్లిన సమయంలో దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయమని ఎవరైనా సచివాలయ సిబ్బంది నిరాకరిస్తే వెంటనే తమ దృష్టికి, లేదా చీఫ్ విప్ కార్యాలయం సిబ్బంది దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకొని పెట్టిన దరఖాస్తు నమోదు చేయించడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అంబేద్కర్



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎస్సీ సెల్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ సెల్ నేతలు మానుకొండ శివ ప్రసాద్, దాసరి రమణ, దర్శనపూ యాకోబు, పప్పుల దేవదాసు మాట్లాడుతూ... అంబేద్కర్ అన్ని వర్గాల, మతాల, కులాల కోసం పనిచేసిన మహనీయుడు అని, ఈరోజు దళితులు మాత్రమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలు కలిసి ఆయనకు ఘనంగా నివాళి అర్పించడం ఆయన మహోన్నత సేవలకు నిదర్శనం అన్నారు. భారత ప్రజాస్వామ్య అభివృద్ధి, పేదల సంక్షేమం రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ దిశా నిర్దేశమేనని, "పొలిటికల్ పవర్ ఈజ్ మాస్టర్ కీ" అన్న ఆయన ఆలోచనలను స్వర్గీయ ఎన్టీ రామారావు అవలంబించి తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు.



ఒంగోలు నగరంలోని ప్రకాశం భవన్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలుదామచర్ల జనార్దన్ రావు , ముత్తుముల అశోక్ రెడ్డి, విజయ్ కుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, కలెక్టర్ రాజాబాబు, హర్షవర్ధన్ తదితరులు

## జియ్యమ్మవలస మండల స్థాయి టీడీపీ సమావేశం



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు జియ్యమ్మవలస మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు. మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థులనే గెలిపించే విధంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపకల్పన చేయాలని అన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజా పరిచయం, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై ఎమ్మెల్యే నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే ఏపీలో అభివృద్ధి

## ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డితో కలిసి మంత్రి నారాయణ పర్యటన



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి సురేష్ రెడ్డి తీసుకెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించి రోడ్డు పనులకు ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని, మోడరన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఆ ప్రాంతాన్ని అధికారులతో వచ్చి పరిశీలించామని మోడ్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.. ఆర్టీసీ ప్రయాణికులతో పాటు స్థానికులు కూడా వీటిని ఉపయోగించుకోవచ్చన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సందులో రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు. కూటమిది ప్రజా ప్రభుత్వమని, సమష్టి కృషితోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నామని మంత్రి నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## తుపాను బాధితుల వద్దకు సోమిరెడ్డి పడవ ప్రయాణం

సర్వేపల్లి, (చైతన్యరథం): ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నప్పటికీ మనుబోలు మండల పరిధిలో జలమయమైన గ్రామాలను సందర్శించారు. కొలనుకుదురులో నీటమునిగిన వరినాట్లు, నారుమడులను పరిశీలించడంతో పాటు జలదిగ్బంధంలో ఉన్న ఎస్టీ కాలనీ సందర్శించారు. కట్టువపల్లి, బద్దెవోలు, వెంకన్నపాలెం, తదితర గ్రామాల్లోనూ ప్రజలను పలకరించి వినతులస్వీకరణవేలాది ఎకరాల్లో వరినారు మడులు, నాట్లు దెబ్బతిన్నాయని, రైతులకు ఉచితంగా విత్తనాలు అందించాలని మంత్రి అచ్చెన్నాయుడిని కోరినట్లు వెల్లడించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కు అఖండ నీరాజనాలు



కందుకూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు అనగా శనివారం ఉదయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఘనంగా నివాళులర్పించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. సమాజంలో వెనుకబడ్డ వారికి కూడా హక్కులు ఉంటాయని, వాటి ద్వారానే రాజ్యాధికారం పొందవచ్చని అంబేద్కర్ భావించి, రాజ్యాంగ రూపకల్పనకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఫలితంగానే నేడు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, పులి నాగరాజు, రెబ్బవరపు మాల్యాద్రి, కోటపూరి శ్రీనివాసరావు, సుదర్శి శ్యామ్ ప్రసాద్, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, డిసిహెచ్ మాలకొండయ్య, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ అహమద్ బాషా, చుండూరి శ్రీను, దార్ల శ్రీను, గేరా నరేష్, లెనిన్, సవిడిబోయిన కృష్ణ, గుమ్మ శివ, ఉమ్మనేని సుబ్బారావు, షేక్ రూబీ, చంటి, షేక్ మూస, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో..

ఆత్మకూరు పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక పురపాలక సంఘ బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి కూటమి శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సర్వేపల్లి పరిశీలకుడు దావా పెంచలరావు పూలమాలలు సమర్పించి, అంబేద్కర్ సేవలను స్మరించారు. కార్యక్రమంలో దావా పెంచలరావు , తేజ మాచర్ల, నరసయ్య, నాగరాజు, పాండురంగ, శ్రీను, ఒంటేరు మల్లికార్జున



ఆత్మకూరు 14వ ఇంచార్జ్, చింతల నరేష్, జూగుంట కొండయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాళులు...

**కోవూరు** : సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా కొడవలూరులో ఆమె రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది లాంటి రాజ్యాంగ రచనలో డాక్టర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి బాబాసాహెబ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు తహసీల్దారు స్ఫూర్తిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### దర్శి పట్టణంలో...

దర్శి, (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత, భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తాళ్లూరులో అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడం వెంకటేశ్వర రెడ్డి, పరిశుద్ధ రావు, అనపర్తి సుబ్బారావు, ఏఫ్రాయ్, శ్రీను మండలం లోని టీడీపీ నాయకులు ఓబుల్ రెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి, వేణు, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జిలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

### నెల్లూరు టీడీపీ కార్యాలయంలో...



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగానే బడుగు బలహీన వర్గాల వారు గౌరవంగా జీవిస్తూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధన కోసం, భారతదేశ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ. మీదూరి ప్రశాంత్, అరవ కిషోర్, జగన్, నన్నేసాహెబ్, ప్రమీల, సురాబత్తిన రవీంద్ర, ఉయ్యాల రవీంద్ర, రసూల్, పోలయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### కోవూరులో చేజెర్ల ఆధ్వర్యంలో..

నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కోవూరులోని తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ

బిన్న సంస్కృతులు, విభిన్న,మతాలు, కులాలు ఉన్న భారతదేశానికి భిన్నత్వంలో ఏకత్వం సాధించే విధంగా గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటురు విజయ్,కలికి సత్యనారాయణ రెడ్డి,వీరంశెట్టి మధు, సాయి రోశయ్య, గొర్రిపాటి నరసింహారావు, మరుబోయిన వెంకటేశ్వర్లు, మహ్మద్, ఖలీల్, సప్పరం వెంకటేశ్వర్లు, అజీగంటి రమణయ్య, ఇంటూరి కిరణ్, ఉప్పర్తి వేమయ్య, సలపాక్షి వినయ్, పుల్లూరు మదన్ మోహన్,తాళ్ళపాక లక్ష్మయ్య, చల్లా మురళీ, పూల కిరణ్, నాటకారని సాయి తదితరులు పాల్గొన్నారు.

### కనిగిరిలో...

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.







# కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటా

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా



రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా.. ఎప్పుడైనా నన్ను కలవచ్చని కార్యకర్తలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె రాప్తాడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. నాయకులు, కార్యకర్తలకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. కొందరు నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో జరిగిన పరిణామాలు వంటివి ఆమెకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత స్పందిస్తూ కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు పార్టీ అధికారంలో ఉందని.. మీరే లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కర్ని విస్మరించబోమన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా.. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. పక్కన ఎవరితోనో మీ బాధలు చెప్పుకుంటే తీరవని.. సమస్య నా వరకు వస్తే దానికి పరిష్కారం చూపించవచ్చన్నారు.

### 17మందికి రూ.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు, 11లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెనుకొండ మండల కేంద్రంలో ఆ మహనీయుని విగ్రహానికి, కూటమి నాయకులతో కలిసి మంత్రి సవిత పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# స్థానిక ఎన్నికల్లో టీడీపీ బావుటా ఎగరాలి

## కార్యకర్తలకు ఎంపీ శ్రీభరత్, విప్ చిరంజీవిరావు పిలుపు



విశాఖపట్నం, (చైతన్యరథం): ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన, అనుబంధ కమిటీలతో పాటు వార్డు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం నాడు విశాఖ టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎం శ్రీభరత్, శాసనమండలి ప్రభుత్వ విప్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు నూతనంగా ఎన్నికైన కమిటీల ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి, పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ డా. వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించింది సంపద కోసమో, కీర్తి కోసమో కాదని అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వలేని ఏ ఇజం కంటే మానవతావాదమే మా భావజాలం అని ఎన్టీఆర్ వ్యాఖ్యలను గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికి, తెలుగు జాతి నంబర్ 1 స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నారని, పేదరికం లేని రాష్ట్ర నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. రాజకీయం అంటే ధ్వంసం చేయడం కాదు, నిర్మాణం చేయడమని పేర్కొంటూ, అలాంటి గొప్ప చరిత్ర ఉన్న టీడీపీలో ఉండడమే ఒక గొప్ప పదవిగా భావించాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంటు సభ్యులు ఎం శ్రీభరత్ ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ, నూతన కమిటీల సభ్యులు రాబోయే స్థానిక సంస్థలలో పార్టీ విజయకేతనం ఎగురవేసే దిశగా బూత్ స్థాయి నుంచి కలిసికట్టుగా కృషి చేయాలని కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డిది క్రిమినల్ సిలబస్

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ యువత.. విద్యార్థుల ఆశలు నెరవేరుస్తామని, వారి భవిష్యత్ కలల సాకారానికి తాము రెక్కలు అందిస్తామంటుంటే... జగన్ మాత్రం నేరస్తులు, దొంగలు.. దోపిడీదారులు. గంజాయి బ్యాచ్ హక్కులు. స్వేచ్ఛకోసం వెంపర్లాడటం నిజంగా సిగ్గుచేటని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పరకామణి చోరీ చాలా చిన్నదని, దాన్ని ప్రభుత్వం పెద్దదిగా చూపుతోందన్న జగన్ వ్యాఖ్యలు ఆయనలోని నేరప్రవృత్తికి, హిందూత్వంపై తనలో గూడుకట్టుకున్న చులకనభావానికి నిదర్శనమన్నారు. గంజాయి బృందాలకు పరామర్శలు.. నేరగాళ్లకు పదవులు.. దొంగలకు వత్తాసు పలకడం జగన్‌కు మాత్రమే తెలిసిన గొప్ప క్రిమినల్ సిలబస్‌గా చూడాల్సి ఉందన్నారు. పరకామణి దొంగల్ని,...వారి నేరాన్ని రాజీ చేసి, తమజేబులు నింపుకున్న ఘనుల్ని సమర్థిస్తున్న జగన్ తన ఇంట్లో దొంగలు పడితే వారిని అలానే సమర్థిస్తాడేమో చెప్పాలన్నారు. ఎంతో కష్టపడి దొంగతనానికి వచ్చారని వారిని ఆదరించి.. వారి కష్టాన్ని, సామర్థ్యాన్ని గుర్తించి తగిన ప్రతిఫలం ముట్టచెబుతాడా? లేక దోచుకున్న దానితో పాటు.. వారివద్ద ఉన్నది కూడా తీసుకొని తన్ని తరిమేస్తాడా? వేంకటేశ్వరుని సొమ్మును ముట్టుకోవడమే మహాపచారమనే కఠోరసత్యం గ్రహించకపోవడం జగన్ అహంకారమేనన్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు చెల్లించే మొక్కులు, ముడుపుల్ని తాకిన వారు..వారికి వత్తాసుపలికే వారు స్వామి ఆగ్రహాన్ని చవిచూడక తప్పదన్నారు. ప్రెస్ మీట్ల పేరిట తన దురభిప్రాయాల్ని.. తనలోని దుర్లక్షణాల్ని ప్రజలపై రుద్దడాన్ని జగన్ మానకుంటే.. ఆయన రాజకీయ జీవితమే రాష్ట్రంలో రద్దయిపోతుంది. అమెరికన్ డాలర్ల విలువ తెలియని జగన్‌అజ్ఞానం.. రాష్ట్రాన్ని తమను ఎప్పుడు వదిలిపోద్దా అని ప్రజలు ఈసడించుకుంటున్నారన్నారు. రోజుకీ దిగజారిపోతున్న జగన్‌ను నమ్ముకున్న వైసీపీనేతల పరిస్థితి మునుముందు 'ఇండిగో' ప్రయాణికుల్లా అగమ్యగోచరంగా మారడం ఖాయం." అని ప్రత్తిపాటి శనివారం ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# సొంత నిధులతో టెంత్ విద్యార్థులకు ఫీజుల చెల్లింపు

## పాఠశాలకు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం నుండి ఈ విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు తన సొంత డబ్బులతో ఫీజు చెల్లించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3వేల మంది విద్యార్థులకు వారి పదోతరగతి ఫీజు నిమిత్తం రూ.3,60,125 విలువ చేసే చెక్కులను సంబంధిత పాఠశాలల సిబ్బందికి ఎమ్మెల్యే తమ చేతులు మీదుగా అందించారు. విద్యార్థులకు పదో తరగతి ఫీజులు కూడా భారం కాకూడదనే కారణంతో ఎమ్మెల్యే ఈ మేరకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పట్ల సహృద్భావంతో నిర్ణయం తీసుకున్నారు. తమ పిల్లలకు ఎమ్మెల్యేనే ఫీజులు కట్టడం పట్ల కూడా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తరపున సిబ్బంది ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వచ్చేనెల 5న పొట్టేపాలెం బ్రిడ్జికి శంకుస్థాపన

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెల్లడి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్‌లోని పొట్టేపాలెం బ్రిడ్జి కల సాకాంమయిందనాన్నరు. 5 కోట్ల వ్యయంతో చేపట్టే ప్రాజెక్టుకు వచ్చేనెల 5వ తేదీన శంకుస్థాపన జరుగుతుందన్నారు. 8 నెలల్లో పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేస్తామన్నారు. పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి పూర్తి అయ్యే లోపు ములుమూడి కలుజు మీద బ్రిడ్జి కి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో త్వరలో రెండో విడత అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ములుమూడి బ్రిడ్జి పూర్తి అయితే ఎన్నికల్లో తాను ఇచ్చిన 100 శాతం హామీలు పూర్తి అవుతాయన్నారు.




# పోలీసులకు ఐదు వాహనాలను సమకూర్చిన బీఎంఆర్

## దక్షిణ కోస్తా ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ, నెల్లూరు ఎస్పీ అజితా వేజెండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



నెల్లూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర దక్షిణ కోస్తా ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా శాంతి భద్రత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఐజీ సూచన మేరకు నెల్లూరు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అజితా వేజెండ్లతో చర్చించారు. పోలీసు అధికారుల సేవల నిర్వహణను బలోపేతం చేయడం కోసం సహకారాన్ని ప్రకటించారు. బీఎమ్మార్ సంస్థలు, మిత్రుల సహకారంతో) 5 బొలెరో నియో వాహనాలు పోలీసు శాఖకు అందజేయడానికి అంగీకరించారు. ఈ వాహనాలను అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి పోలీస్ స్టేషన్ల అధికారులకు అందచేస్తామని రవిచంద్ర తెలిపారు. అధికారులు తమ విధుల్లో ఉన్నప్పుడు త్వరితగతిన స్పందించేందుకు, గ్రామీణ ప్రాంతాల్లో కదలికలు సులభతరం చేసేందుకు, ప్రజా సేవలను మరింత సమర్ధవంతంగా



అందించేందుకు ఈ జీపులు దోహదపడతాయన్నారు. ప్రజా భద్రత, శాంతి పరిరక్షణలో ముందు వరుసలో సేవలు అందిస్తున్న పోలీస్ శాఖకు వాహనాల వల్ల ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

# భారత్ రష్యా సంబంధాలు ఎప్పటికీ సుస్థిరం

## విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టీకరణ



ప్రపంచంలో ఏ దేశంతోనైనా సంబంధాలు ఏర్పరచుకునే హక్కు స్వేచ్ఛ భారత్‌కు ఉన్నాయని విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు. భారత్ బంధాలను వీటో చేసే అధికారం ఏ దేశానికీ లేదని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఒడుదొడుకులు కొనసాగుతున్నా, భారత్. రష్యా సంబంధాలు స్థిరంగా ఉన్నాయన్నారు. శనివారం హిందుస్థాన్ టైమ్స్. లీడర్షిప్ సమ్మిట్లో జైశంకర్ మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రష్యాతో బంధం కారణంగానే అమెరికా, భారత్‌ల వాణిజ్య ఒప్పందం మరింత క్లిష్టంగా మారిందా! అని విలేకరి ప్రశ్నించారు. దీనికి విదేశాంగ మంత్రి బదులిస్తూ.. 'వీలైనంత ఎక్కువ దేశాలతో సహకారాన్ని కొనసాగించడం భారత్‌కు ఎంతో కీలకం, ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉంది. గత 70-80 ఏళ్లుగా ప్రపంచం చాలా ఎత్తుపల్లాలు చూసింది కానీ, భారత్, రష్యాల మధ్య బంధం, స్థిరంగా కొనసాగుతోంది' అని అన్నారు. దౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు అని వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ఓ ఒప్పందం. కూడా జరుగుతుందన్నారు. భారత ప్రయోజనాలకు అనుగుణంగానే ఇది ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వానికి కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలే ముఖ్యమన్నారు.

పాక్ ఆర్మీ నుంచే మనకు సమస్యలు

ఇక, ఈ కార్యక్రమంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్ గురించి ప్రశ్న ఎదురయ్యింది. దీనికి జైశంకర్ బదులిస్తూ పాక్ సైన్యంపై విమర్శలు గుప్పించారు. దాని నిజస్వరూపం మనకు తెలుసని, దానివల్లే మన దేశానికి సమస్యలు వచ్చి పడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో శాంతి కోసం భారత్, చైనా సంబంధాలు కీలకమన్నారు. ఇటీవల ఇరుదేశాల సంబంధాలు బలపడిన విషయాన్ని ప్రస్తావించారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, షేక్ హసీనాకు స్వదేశంలో మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. హసీనా అప్పగింతపై ఆయన మాట్లాడుతూ భారత్లో ఉండటం ఆమె వ్యక్తిగత విషయమన్నారు.



# మూతపడిన చక్కెర కర్మాగారం పునఃప్రారంభం..

## సాష్టాంగ ప్రణామాలతో ఎమ్మెల్యే సంచలనం!

చక్కెర కర్మాగారం పునఃప్రారంభానికి సంబంధించి తన కోరిక నెరవేరడంతో ఓ భాజపా ఎమ్మెల్యే మూడు కిలోమీటర్ల మేర సాష్టాంగ ప్రణామాలు చేస్తూ స్థానిక ఆలయానికి చేరుకున్నారు. మహారాష్ట్ర లాతూర్ జిల్లాలోని కిల్లారి గ్రామంలో రైతుల ఆధ్వర్యంలోని చక్కెర కార్మాగారం అనేక ఏళ్లుగా మూతబడి ఉంది. యంత్రాలు అరిగిపోయి. మౌలిక సదుపాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.. ఈ ఏడాది ఆగస్టులో ఔసా నియోజకవర్గ ఎమ్మెల్యే అభిమన్యు పవార్ స్థానిక నీలకుఠేశ్వర ఆలయాన్ని సందర్శించారు. చక్కెర పరిశ్రమ మళ్ళీ అందుబాటులోకి వస్తే.. సాష్టాంగ ప్రణామాలు చేస్తూ ఆలయానికి వస్తానని మొక్కుకున్నారు. ఇటీవల కర్మాగారం పునఃప్రారంభమైంది. చక్కెర ఉత్పత్తి మొదలైంది. దీంతో ఆయన మొక్కు తీర్చుకునేందుకు కర్మాగారం నుంచి ఆలయం వరకు మూడు కిలోమీటర్ల మేర సాష్టాంగ ప్రణామాలు చేసుకుంటూ వచ్చారు. తొలి చక్కెర సంచిని నీలకంఠేశ్వరుడికి సమర్పించారు. అభిమన్యు పవార్ గతంలో నిరుపేదలైన 25 జంటలకు ఘనంగా సామూహిక వివాహాలు జరిపించారు. ఈ జంటలతో పాటే ఆయన కుమారుడి వివాహం కూడా చేయడం విశేషం..!

# వెంటిలేటర్‌పై ఇండియా కూటమి



## బీహార్ ఫలితాలపై జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందన

బీహార్ సీఎం నితీష్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని జమ్మూ కశ్మీర్ సీఎం, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. ''ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందన్నారు. ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు. ఎన్నికల్లో భాజపా పోరాడే తీరుపై ప్రశంసలు కురిపించారు. అయితే, తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధం లేదని, భాజపా రాజకీయాలను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. 'ఇండియా' కూటమి కోసం గతంలో నీతీశ్ కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. తామే ఆయన్ను మళ్ళీ ఎన్డీయేలోకి వెళ్లేలా చేసినట్లు భావిస్తున్నామన్నారు. ప్రతిపక్ష కూటమి కథ ముగిసిందనే వాదనలపై స్పందిస్తూ ప్రస్తుతం ఒకవిధంగా వెంటిలేటర్‌పై ఉందన్నారు. కోలుకుంటున్నామని భావించే సమయానికి.. బీహార్ వంటి ఫలితాలతో పరిస్థితి మళ్లీ దిగజారుతోందని చెప్పారు. బీహార్ విషయానికొస్తే కేఎంఎం పార్టీని 'ఇండియా' కూటమి, మహాగడ్‌బంధన్లో చేర్చలేదనే విషయాన్ని గుర్తు చేశారు. తమను తాము ఒక కూటమిగా చెప్పుకొంటున్నామంటే.. మరింత సమగ్రంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బీహార్ ఎన్డీయే ఘన విజయంపై స్పందిస్తూ.. "ఎన్నికలపైనే తమ జీవితాలు ఆధారపడి ఉన్నట్లు భాజపా పోరాడింది. మరోవైపు.. ఇండియా కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించింది. ఎన్డీయేతో పోలిస్తే ఎన్నికలు, ప్రచారానికి మేం కట్టుబడి లేము" అని అన్నారు. ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేనప్పటికీ.. ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనన్నారు. కేంద్రంతో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన తాను భాజపాతో పొత్తు పెట్టుకున్నట్లు అర్థం కాదన్నారు.

# టికెట్ ధరలు పెంచకుండా ఆదేశాలు

## ఇండిగో సంక్షోభంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు. ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. "ఎఫ్‌టీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాలి. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉంది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. రేపు రాత్రి 8 గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.





# పుతిన్ విందులో థరూర్‌కు ఆహ్వానంపై రగులుతున్న కాంగ్రెస్

## సమర్థించిన ఎన్డీఏ ఎంపీ మనోజ్ తివారీ

భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు రాష్ట్రపతి భవన్లో విందు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిపక్షంలోని రాహుల్, మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించకుండా శశిథరూర్‌ను పిలవడంపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ విందులో పాల్గొనేందుకు థరూర్ అంగీకరించడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని కాంగ్రెస్ నేత పవన్ విమర్శించారు. 'మా నాయకులను ఆహ్వానించలేదు. వాళ్ళు ఎందుకు మాతో ఆటాడుతున్నారని అడగాలనుకుంటున్నా. ఎవరో ఆడుతున్న ఆటలో మేము ఎందుకు భాగం కావాలి' అని ప్రశ్నించారు.. థరూర్‌ను విందుకు ఆహ్వానించడంతో పాటు.. అందులో పాల్గొనేందుకు ఆయన అంగీకరించడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ప్రతి ఒక్కరికీ మనస్సాక్షి ఉంటుందని వ్యాఖ్యానించారు. భేదా వ్యాఖ్యల నేపథ్యంలో ఎంపీ మనోజ్ తివారీ మండిపడ్డారు. పుతిన్‌కు ఇచ్చే విందుకు థరూర్‌ను ఆహ్వానిస్తే.. కాంగ్రెస్‌కు సమస్య ఏంటని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్లో భాగంగా విదేశాలకు వెళ్లిన దౌత్య బృందాల్లో ఇతర పార్టీలకు చెందిన ప్రతినిధులు కూడా ఉన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 'భారత విదేశాంగ విధానాన్ని ప్రతిబింబించేలా ఇతర పార్టీల నాయకులను కూడా కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వారిలో కాంగ్రెస్ ఎంపీ థరూర్ కూడా ఉన్నారు. ఆ పార్టీకి దీనివల్ల కలిగిన సమస్య ఏంటో నాకు అర్థం కావడం లేదు' అని అన్నారు. ఇటీవల కేంద్రానికి అనుకూలంగా థరూర్ వ్యాఖ్యలు చేస్తున్న క్రమంలో ఈ విందుకు ఆహ్వానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఏ ప్రాతిపదికన ఆహ్వానం అందిందనేది తనకు తెలియదని థరూర్ అంతకుముందు అన్నారు. ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించకపోవడం సరైనది కాదన్నారు. అయితే, తాను విందుకు హాజరవుతానని చెప్పారు. కాగా.. గత కొన్ని రోజులుగా థరూర్‌పై సొంత పార్టీ నుంచే విమర్శలు వస్తున్నాయి. ప్రధాని మోదీ పై ప్రశంసలు కురిపిస్తూ.. కేంద్రానికి అనుకూలంగా మాట్లాడటమే అందుకు కారణం. ఇటీవల మోదీ ఓ ప్రైవేటు కార్యక్రమంలో చేసిన ప్రసంగాన్ని మెచ్చుకుంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'అభివృద్ధి కోసం భారత్ ఎంత తపన పడాలో, బ్రిటీషు కాలం నాటి మనస్తత్వాన్ని ఎలా వీడాలో మోదీ చెప్పినట్లు వెల్లడించారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని తనను అందరూ ఆరోపిస్తుంటారని మోదీ చెప్పారని.. కానీ ప్రజల సమస్యల విషయంలో ఆయన ఎప్పుడూ ఎమోషనల్ మోడ్లో ఉంటారని రాసుకొచ్చారు. ఈ పోస్టుపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. భాజపా సిద్ధాంతాలు నచ్చితే ఇంకా ఎందుకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారని ఆ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ప్రశ్నించారు.

# గౌరవం ఉంటే నెహ్రూ పేరు పెట్టుకోండి

## సోనియా విమర్శలకు భాజపా కౌంటర్

దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూను దూషించడమే కేంద్రంలోని అధికార పక్షం ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఆరోపించారు. నెహ్రూ ఘనతలను తుడిచేయడమే కాకుండా ఆయనకు సంబంధించిన సామాజిక రాజకీయ పునాదులను నాశనం చేయాలని చూస్తోందన్నారు. అయితే ఆమె ఆరోపణలను భాజపా జెప్పికొట్టింది. అంత గౌరవమే ఉంటే, నెహ్రూ ఇంటి పేరును ఆమె ఎందుకు పెట్టుకోలేదని ప్రశ్నించింది. "ఇలాంటి విమర్శలు ఆపాల్సిన సమయం వచ్చింది. ఆమెకు అంత గౌరవం ఉంటే. తన పేరులో నెహ్రూ ఇంటి పేరును చేర్చుకునేవారు. ఆయన సేవలను తక్కువ చేసి చూసే వ్యక్తులు వారే, ఇందులో ఖాజపాకు కానీ, ప్రస్తుత ప్రభుత్వానికి కానీ ఎలాంటి ప్రమేయం లేదు" అని భాజపా అధికార ప్రతినిధి టామ్ వడక్కన్ మీడియాతో మాట్లాడారు.



# భారత్‌కు 40వేల ఎల్ఎంజీలు!

- త్వరలోనే తొలిబ్యాచ్ అందించే ప్రయత్నం
- వెల్లడించిన ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్

వచ్చే ఏడాది ఆరంభంలో దాదాపు 40వేల లైట్ మెషిన్ గన్స్‌ను భారత్‌కు సరఫరా చేయనున్నట్టు ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. వీటితోపాటు దాదాపు 1.7 లక్షల కార్బైన్లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్టు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. “గతేడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్ తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా.. ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందాము. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నాం. క్లోజ్ క్వార్టర్స్



బ్యాటిల్ (సీక్యూబీ) కార్బైన్స్ టెండర్లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా.. తమ సంస్థ రెండో బిడ్డర్. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నాం. ఈ ఏడాది చివరి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారు అవుతుందని ఆశిస్తున్నాం” అని ఐడబ్ల్యూఐ సీఈవో వెల్లడించారు.

కార్బైన్స్‌కు సంబంధించి 60శాతం ఆయుధాలను భారత్ ఫోర్జ్ నుంచి, మిగతా నలభై శాతం (1.70లక్షల ఆయుధాలను) అదానీ గ్రూపు అనుబంధ సంస్థ పీఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేయనుంది. ఇక ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ అర్బెల్ టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతున్నామని షుకి స్క్వార్ట్జ్ పేర్కొన్నారు. యుద్ధభూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంతో, చురుగ్గా వ్యవహరించేందుకు ఇదెంతో ఉపకరిస్తుందన్నారు. ఒప్పందం పూర్తికాగానే ఇజ్రాయెల్‌తోపాటు భారత్లోనూ వీటి తయారీ చేపడతామన్నారు.

### ఏమిటీ అర్బెల్ టెక్నాలజీ..?

అర్బెల్ టెక్నాలజీలో అధునాతన సెన్సర్లు ఉంటాయి. రియల్ టైమ్ బాలిస్టిక్ కంప్యూటేషన్, లక్ష్య సముపార్జన సామర్థ్యం ద్వారా సైనికులు లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించగలరు. దానిలో వాడే మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్ అల్గారిథం ద్వారా ఆయుధం సరిగా లక్ష్యాన్ని ఛేదించగలదా లేదా..? అని మిల్లీసెకన్లలో అంచనా వేస్తుంది. మొదటి షాట్ తర్వాత షూటర్ ట్రిగ్గర్‌పై వేలు అలాగే ఉంచితే.. షూటర్ ప్రవర్తనను విశ్లేషించి తదుపరి రౌండ్లను కూడా విడుదల చేస్తుంది.

# ఆన్‌లైన్‌లో ‘అద్దెకు భర్తలు’!

- లాత్వియాలో పురుషులకు భారీ డిమాండ్...
- భర్తలను అద్దెకు తెచ్చుకుంటున్న మహిళలు

మన దేశంలో అంటే ఆడపిల్లలను భారంగా భావిస్తారు. పుట్టబోయేది అమ్మాయి అని తెలిస్తే చాలు తల్లి గర్భంలో ఉండగానే చిదిమేస్తారు. నేటికాలంలో కూడా ఆడపిల్లలను వద్దనుకునేవారు చాలామంది ఉన్నారు. ఫలితంగా మన దేశంలో మహిళల జనాభా తగ్గి పురుషుల సంఖ్య పెరిగిపోతుంది. పెళ్లీడుకొచ్చేసరికి.. చాలామంది మగవాళ్లకి అమ్మాయిలు దొరక్క నానా తిప్పలు పడుతున్నారు. వయసు మీద పడుతున్న కొద్దీ.. పెళ్లి గురించి బెంగ ఎక్కువై.. ఆఖరికి ఎదురు కట్నం ఇచ్చి మరీ పెళ్లి చేసుకుంటున్నారు. ఇది మన దగ్గర పరిస్థితి. కానీ ఓ దేశంలో మాత్రం పురుషుల సంఖ్య తగ్గిపోవడంతో ఆడవాళ్లు.. భర్తలని అద్దెకు తెచ్చుకుంటున్నారు. ఉత్తర ఐరోపాలోని లాత్వియా దేశంలో మగవారికి డిమాండ్ బాగా పెరిగింది. వివాహం, ఇంటి పనుల్లో సాయం చేసేందుకు భాగస్వామి దొరక్క




అక్కడి మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇంటి పనుల్లో తమకు సాయం చేసేందుకుగాను... గంటలు, రోజుల లెక్కన భర్తలను అద్దెకు తెచ్చుకుంటున్నారు. స్త్రీ, పురుష లింగ నిష్పత్తిలో తేడా బాగా పెరగడంవల్లే.. లాత్వియా దేశంలో ఈ వింత పరిస్థితి వచ్చిందని.. ‘ది న్యూయార్క్ పోస్ట్’ ఓ కథనాన్ని ప్రచురించింది.

లాత్వియాలో పురుషుల జనాభా కన్నా.. మహిళల సంఖ్యే అధికంగా ఉంది. ఈ దేశంలో పురుషులతో పోలిస్తే.. మహిళల జనాభా.. 15.5 శాతం అధికంగా ఉంది. లాత్వియా దేశంలో ప్రతీ 100మంది పురుషులకు 115 మంది స్త్రీలున్నారు. అదే 65 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్న వారి విషయానికి వస్తే.. పురుషుల కన్నా మహిళలు 2 రెట్లు అధికంగా ఉన్నారు. దీంతో దేశంలో ఎక్కడ చూసినా ఆడవారే అధికంగా కనిపిస్తున్నారు. ఆఖరికి పని ప్రదేశంలో కూడా ఎటు చూసినా స్త్రీలే కనిపిస్తున్నారని.. ఆ దేశ మహిళలు వాపోతున్నారు. దేశంలో మగవారి జనాభా భారీగా తగ్గడం వల్ల.. లాత్వియా మహిళలు భాగస్వామి కోసం విదేశీయులవైపు చూడాల్సి వస్తుంది.

మగ తోడు దొరక్కపోవడంతో..ఆన్‌లైన్ వేదికగా అద్దె భర్తలను ఆర్డర్ పెట్టుకుంటున్నారు. వారు ఇంటికి వచ్చాక.. అద్దె భర్తలతో కలిసి.. ఇంటి పనులు పూర్తి చేసుకుంటున్నారు. ఇందుకుగాను రోజులు, గంటల చొప్పున పురుషులను అద్దెకు తెచ్చుకుంటున్నారు. లాత్వియా దేశంలో లింగ నిష్పత్తిలో ఇంత భారీ మొత్తంలో తేడా రావడానికి ప్రధాన కారణం.. ఇక్కడ పురుషులు ఆయుర్దాయం తగ్గిపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. పొగతాగడం, ఊబకాయంవంటి అనారోగ్య సమస్యలే లాత్వియాలో పురుషుల సంఖ్య తగ్గిపోవడానికి ప్రధాన కారణాలుగా విశ్లేషిస్తున్నారు.

# ట్రంపునకు.. ఫిఫా శాంతి!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఫిఫా శాంతి బహుమతి ప్రకటించింది. 2026లో జరగనున్న ఫిఫా ఫుట్బాల్ ప్రపంచకప్ పోటీలకు సంబంధించి వాషింగ్టన్ డీసీలోని కెన్నడీ సెంటర్లో డ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్ ట్రోఫీని ఆవిష్కరించారు. దీనికి ట్రంప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు తొలి ‘ఫిఫా శాంతి బహుమతి’ని ప్రకటిస్తున్నట్టు ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో పేర్కొన్నారు. దీంతో ఈ శాంతి బహుమతి కాస్తా రాజకీయ రంగు పులుముకుంది.

### శాంతి బహుమతికి అర్హులెవరు?

ప్రపంచ ఫుట్బాల్ బాడీ అయిన ఫిఫా ఈ ఏడాదినుంచే తొలిసారి శాంతి బహుమతిని ఇవ్వనున్నట్టు నవంబర్ 5న ప్రకటించింది. ఇది ఫుట్‌బాల్ ప్రపంచాన్ని ఏకం చేస్తుందని పేర్కొంది. ఫిఫాకు ఇదొక గుర్తింపుగా వర్ణించింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా శాంతి స్థాపనకు తీవ్రంగా శ్రమించేవారికి, తన చర్యలతో ప్రపంచాన్ని ఏకం చేసే వారికి ఈ బహుమతిని అందజేయనున్నట్టు ఫిఫా ప్రకటించింది. అంతేకాకుండా ఈ బహుమతి ఫిఫా గౌరవాన్ని మాత్రమే పెంచదని, 500 కోట్లమంది ఫుట్బాల్ అభిమానుల తరపున అందజేసేదిగా గియాని అభివర్ణించారు.

ఫిఫా ప్రపంచకప్ 2026 డ్రా కార్యక్రమంలో ‘ఫిఫా శాంతి బహుమతి’ని ట్రంప్‌నకు గియానీ ప్రకటించారు. దీంతో బంగారు పతకాన్ని ట్రంప్ అందుకున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడిని గియాని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రపంచ దౌత్యంలో ట్రంప్ పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. ఎన్నో యుద్ధాలను ఆయన ఆపారని తెలిపారు.

ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. “ఈ అవార్డు పొందడం తన జీవితంలో దక్కిన అతిపెద్ద గౌరవాల్లో ఇదొకటి. అవార్డులతో సంబంధం లేకుండా నా దౌత్యంతో లక్షలాది ప్రాణాలను

**ఎన్నో యుద్ధాలు ఆపానంటూ ట్రంప్ మళ్లీ పాత పాట**

కాపాడాను. కాంగో శాంతి ఒప్పందమే అందుకు ఉదాహరణ. కాంగో– రువాండా మధ్య హింసతో 10 మిలియన్ల మంది చనిపోయారు. మరో 10 మిలియన్ల మంది చావు అంచుల్లో ఉన్నారు. ప్రాణనష్టాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టాను. ఇది ఎంతో గర్వకారణం. అంతేకాకుండా ఇండియా–పాకిస్థాన్ యుద్ధాన్ని సైతం నేనే ఆపాను. నా చర్యలతో ఎన్నో దేశాల మధ్య యుద్ధాలు ఆగిపోయాయి. ఇంకొన్ని దేశాల్లో యుద్ధం ప్రారంభం కాకముందే ముగిశాయి” అని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఎన్నో ఆశలు పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఆశలను వమ్ము చేస్తూ నార్వే నోబెల్ కమిటీ వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదోకు ప్రకటించింది. దీంతో ఆయన తీవ్ర నిరాశకు లోనైన విషయం తెలిసిందే.

### శాంతి బహుమతిపై విమర్శలు..

ట్రంప్‌నకు ఫిఫా బాడీ శాంతి బహుమతి ప్రకటించడంపై విమర్శలు చెలరేగుతున్నాయి. హ్యూమన్ రైట్ వాచ్ సంస్థ ఫిఫాపై బహిరంగాంగానే విమర్శలు గుప్పించింది. అవార్డు ఎంపికపై పారదర్శకత పాటించలేదని, నామినీలు, జూరీ సభ్యులు లేరని పేర్కొంది. ఫిఫా కౌన్సిల్లోనూ ఇది వార్తగా నిలిచినట్టు తెలిపింది.



# టేకాఫ్ టైంలో ఎయిర్‌బస్‌కు మంటలు

**గ్వారుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోరం**

లాటమ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం 180మంది ప్రయాణికులతో టేకాఫ్‌కు సిద్ధమవుతుండగా.. అగ్నిప్రమాదం సంభవించింది. పెద్దఎత్తున మంటలు, పొగ వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ప్రయాణికులను కిందకు దించేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బ్రెజిల్‌లోని గ్వారుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లాటమ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం 180మంది ప్రయాణికులతో టేకాఫ్ అయ్యేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ప్రయాణికులను కిందకు దించేశారు. ఈ క్రమంలో విమానంనుంచి పెద్దఎత్తున మంటలు, పొగ వెలువడ్డాయి. ఆ తర్వాత అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఎయిర్‌పోర్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై లాటమ్ విమానయాన సంస్థ స్పందించింది. విమానంలో ఎలాంటి మంటలు చెలరేగలేదని.. లగేజీ ఎక్కించే లోడర్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నట్టు వెల్లడించింది.

# భారత్ మనకు అవసరం

**వ్యూహాత్మక సంబంధాలు పెంచుకునేందుకు యూఎస్ ప్రణాళిక**

భారత్‌తో వాణిజ్య, ఇతర సంబంధాలను మెరుగుపరచుకోవడానికి అమెరికా ప్రయత్నాలు కొనసాగించాలని డొనాల్డ్ ట్రంప్ సర్కారు పేర్కొంది. క్వాడ్ కూటమిలో సహకారం ద్వారా ఇండో–పసిఫిక్ భద్రతకు ఇది దోహదపడుందని తెలిపింది. ‘అమెరికా జాతీయ భద్రతా వ్యూహం’ పేరిట ట్రంప్ సర్కారు తాజాగా వ్యూహపత్రాన్ని



విడుదల చేసింది. దక్షిణ చైనా సముద్రంలో భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్‌తో బలమైన సహకారం అవసరమని వివరించింది. “మానవజాతి చరిత్రలో అమెరికా అత్యంత విజయవంతమైన, గొప్ప దేశంగా, పుడమిపై స్వేచ్ఛకు నెలవుగా కొనసాగేందుకు ఈ వ్యూహపత్రం ఒక మార్గసూచిగా ఉపయోగపడుతుంది. దేశ సామర్థ్యానికి సంబంధించిన అన్ని అంశాలనూ బలోపేతం చేసుకొని అమెరికాను సురక్షిత, సుసంపన్న, స్వేచ్ఛాయుత, గొప్ప దేశంగా మారుస్తాం” అని ఈ పత్రంలో ట్రంప్ సందేశమిచ్చారు. పశ్చిమార్ధగోళంలో ఉమ్మడి వైఖరులను మరింత బలోపేతం చేసుకునేందుకు ఐరోపా, భారత్ సహా ఆసియాలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని వ్యూహపత్రం నిర్దేశించింది. శాంతియుత అధ్యక్షుడిగా ట్రంప్ గుర్తింపు పొందారని తెలిపింది. భారత్–పాకిస్థాన్, ఇజ్రాయెల్–ఇరాన్, గాజా సహా ప్రపంచవ్యాప్తంగా 8 ఘర్షణలకు ఆయన ముగింపు పలికారని వివరించింది.

# మూడో వన్డే భారత్ ఘనవిజయం

- దక్షిణాఫ్రికాతో సిరీస్ కైవసం
- సెంచరీతో అదరగొట్టిన జైస్వాల్
- రాణించిన రోహిత్, కోహ్లీ

సౌతాఫ్రికాతో వైజాగ్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా సునాయాసంగా గెలుపొందింది. 271 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదనకు దిగిన భారత్.. కేవలం ఒక వికెట్ కోల్పోయి 39.5 ఓవర్లలోనే ఆటను ముగించింది. యశస్వి జైస్వాల్(116) అజేయ సెంచరీతో చెలరేగాడు. వన్డేల్లో యశస్వికి ఇది తొలి శతకం కావడం విశేషం. 75 బంతుల్లో అర్ధ శతకం చేసిన జైస్వాల్.. మరో 36 బంతుల్లోనే మూడంకెల స్కోరును అందుకున్నాడు. కేశవ్ మహరాజ్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ(75) తొలి వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(65) ఆది నుంచి దూకుడుగా ఆడుతూ నాటౌట్‌గా నిలిచాడు. ఈ మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. తొలుత టాస్‌లో గెలుపొందినప్పుడే జట్టుకి విజయం ఖాయం అన్నట్టుగా అభిమానులు భావించారు. బ్యాటింగ్‌కి దిగిన సౌతాఫ్రికా.. ఆరంభంలో వికెట్ కోల్పోయింది. డికాక్(106), టెంబా బవుమా(48) మినహా మిగతా బ్యాటర్లంతా టీమిండియా బౌలర్ల ధాటికి కుప్పకూలారు. 47.5 ఓవర్లకే 270 పరుగులు చేసి సౌతాఫ్రికా ఆలౌటైంది.



తొలి ఇన్నింగ్స్‌లో కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ కృష్ణ చెరో నాలుగు వికెట్లు తీశారు.

### రోహిత్ శర్మ ప్రపంచ రికార్డ్

రోహిత్ శర్మ అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 20,000 పరుగుల మార్కును అధిగమించాడు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే 14వ ఆటగాడిగా.. భారత నాలుగో క్రికెటర్‌గా రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్(34,357 పరుగులు), విరాట్ కోహ్లీ(27,910 పరుగులు), రాహుల్ ద్రవిడ్ (24,064 పరుగులు) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. మరోవైపు హిట్‌మ్యాన్‌కు విశాఖలో ఇది మూడో హాఫ్ సెంచరీ కావడం విశేషం. రోహిత్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు పూర్తి చేశాడు. భారత్ తరఫున 50 అంతర్జాతీయ సెంచరీలు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. అతడికి ముందు సచిన్(100), విరాట్(83) ఉన్నారు. వన్డేల్లో ఇండియాలో రోహిత్.. 5 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.

### ఫార్మాట్ల వారీగా..

రోహిత్ శర్మ తన కెరీర్‌లో 500 కంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు(505) ఆడిన ఐదో భారత ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ ముందు సచిన్, విరాట్, ధోనీ, ద్రవిడ్ ఉన్నారు. పరుగుల ఫార్మాట్ వారీగా చూస్తే.. వన్డే క్రికెట్‌లో 33 సెంచరీలతో 11,450ం పరుగులు సాధించి భారత్ తరఫున మూడో అత్యధిక రన్-గెటర్‌గా ఉన్నారు. టెస్టుల్లో ఆయన 12 సెంచరీలతో 4,301 పరుగులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డు స్థాయిలో 5 సెంచరీలతో 4,231 పరుగులు నమోదు చేశారు.

### కుల్‌దీప్‌తో కోహ్లీ డ్యాన్స్

కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లు తీసి.. సౌతాఫ్రికా పతనాన్ని శాసించారు. కుల్‌దీప్ యాదవ్ ఈ ఇన్నింగ్స్‌లో 4/41తో రాణించాడు. అతడి వికెట్ సెలబ్రేషన్‌లో కోహ్లీ చేసిన సరదా డాన్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. 43వ ఓవర్ మూడో బంతికి కుల్‌దీప్ బౌలింగ్‌లో బోష్(9).. అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. వెంటనే అక్కడికి పరుగెత్తుకుంటూ వచ్చిన కోహ్లీ.. కుల్‌దీప్‌ని ఆటపట్టిస్తూ డ్యాన్స్ చేశాడు. ఆ వీడియో తెగ నవ్వు తెప్పిస్తుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



## సీమా పునియాపై 16 నెలల నిషేధం




ఆసియా గేమ్స్ గోల్డ్ మెడల్ విన్నర్, స్టార్ డిస్కస్ త్రో అథ్లెట్ సీమా పునియాకు బిగ్ షాక్ తగిలింది. డోపింగ్ టెస్టులో విఫలం కావడంతో ఆమెపై 16 నెలల నిషేధం విధిస్తూ జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ నిర్ణయం తీసుకుంది. 42 ఏళ్ల పునియాపై సస్పెన్షన్ నవంబర్ 10 నుంచే అమల్లోకి వచ్చినట్లు తాజాగా వెల్లడించింది. అయితే, పునియా ఏ ఉత్ప్రేరకం వాడిందో మాత్రం నాడా తెలపలేదు. ఆమె కెరీర్‌లో నిషేధం ఎదుర్కోవడం ఇది రెండోసారి. గతంలో జూనియర్ స్థాయిలో డోపింగ్ టెస్టులో విఫలమై నిషేధం ఎదుర్కొంది. పునియా చివరిసారిగా 2023లో జరిగిన హాంగ్‌జౌ ఆసియా క్రీడలు పాల్గొన్నారు. అక్కడ ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆమె నాలుగుసార్లు కామన్వెల్త్ క్రీడలలో పతక విజేతగా నిలిచింది. వాటిలో మూడు రజత పతకాలు గెలిచింది. ఇప్పుడీ నిషేధంతో ఆమె కెరీర్ దాదాపు ముగిసిపోయినట్లేనని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సీమా పునియా తొలిసారి ఆసియా క్రీడల 2014 ఇంచియాన్ ఎడిషన్‌లో పాల్గొంది. ఆమె జూనియర్ స్థాయిలో 2002లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో కాంస్యం గెలుచుకుంది. ఆమెతో పాటు, మరో అథ్లెట్ పూజా యాదవ్ (నాలుగు ఏళ్లు), షాట్ పుటర్ మంజీత్ కుమార్ (ఆరు ఏళ్లు), మిడిల్-డిస్టెన్స్ రన్నర్ నికేష్ ధన్‌రాజ్ రాథోడ్ (నాలుగు ఏళ్లు) కూడా డోప్ పరీక్షల్లో విఫలమైనందుకు సస్పెండ్ చేయబడ్డారు. మారథాన్ రన్నర్ కుల్దీప్ సింగ్, మహిళా స్టీపుల్ చేజర్ చావి యాదవ్‌లను కూడా 4 ఏళ్ల సస్పెన్షన్‌కు గురయ్యారు.

## యాషెస్ టెస్ట్..ఓటమి అంచున ఇంగ్లాండ్

- ఆసీస్ ప్లేయర్ స్మిత్ రికార్డ్




బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న యాషెస్ రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్ ఓటమి అంచులో ఉంది. మూడో రోజు ఆటలో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగులకు ఆలౌట్ అయింది. 177 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో జేక్ వెదరాల్డ్ (72), మార్నస్ లబుషేన్ (65), అలెక్స్(63), స్టీవ్ స్మిత్ (61) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 3, స్టోక్స్ 3 వికెట్లు సాధించగా.. ఆర్చర్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లాండ్ జట్టు 134 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఓటమి అంచులో నిలుచుంది. అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగుల వద్ద ఆలౌటైంది. జో రూట్(138) అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. జాక్ క్రాలీ(76), ఆర్చర్(38) రాణించారు. మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో సత్తా చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో రాణించిన జో రూట్ రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులే చేసి విఫలమయ్యాడు.

### స్టీవ్స్ స్మిత్ రికార్డ్

ఈ మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్స్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆస్ట్రేలియా బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. యాషెస్ రెండో టెస్ట్ సందర్భంగా ఈ ఘనత సాధించాడు. ఇప్పటి వరకు లబూషేన్ పేరిట ఉన్న రికార్డును స్మిత్ బ్రేక్ చేశాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 85 బంతుల్లో 61 పరుగులు చేశాడు. దీంతో ఈ అరుదైన రికార్డును స్మిత్ క్రియేట్ చేశాడు. ప్రస్తుతం లబూషేన్ ఖాతాలో 4350 పరుగులు ఉండగా.. కేవలం 8 పరుగుల అదనంతో స్టీవ్ స్మిత్ 4358 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా డబ్ల్యూటీసీ అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం జో రూట్ పేరిట ఉంది. ప్రస్తుతం రూట్ ఖాతాలో 6226 పరుగులు ఉన్నాయి. రెండో స్థానంలో ఉన్న స్టీవ్‌కు రూట్ మధ్య దాదాపు 2000 పరుగుల వ్యత్యాసం ఉండటం విశేషం.

భారత్-సౌతాఫ్రికా టీ20 సిరీస్

### టికెట్ల కోసం ఎగబడ్డ జనం

డిసెంబర్ 9 నుంచి భారత్-సౌతాఫ్రికా మధ్య ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కటక్ వేదికగా నిర్వహించనున్నారు. ఒడిశా క్రికెట్ అడ్మినిస్ట్రేషన్ తక్కువ సంఖ్యలో టికెట్లను కౌంటర్లలో విక్రయానికి ఉంచింది. ఆఫ్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేయడానికి అభిమానులు పోటెత్తారు. టికెట్ల ధరలు రూ.700 నుంచి రూ.20,000 మధ్య ఉన్నాయి.

## 2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్ జట్లు ఇవే




వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్ విడుదలైంది. శుక్రవారం వాషింగ్టన్‌లో జరిగిన ఈ వేడుకకు అమెరికా అధ్యక్షుడు. డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నె మెక్సికో ప్రెసిడెంట్ ఇడియా షెమ్ హాజరయ్యారు. డ్రా తీయడానికి ముందు ఫిఫా తన తొలి శాంతి బహుమతిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అందించింది. ఈసారి ప్రపంచ రికార్డు స్థాయిలో 48 జట్టు పోటీపడనున్నాయి. గత ప్రపంచకప్ వరకు 37 జట్లే తలపడ్డాయి. జట్లను 12 గ్రూపులుగా విభజించారు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా గ్రూప్ ఏలో ఉంది. బ్రెజిల్ గ్రూప్-సీ, స్పెయిన్ గ్రూప్-హెచ్, ఫ్రాన్స్ గ్రూప్-ఐలలో ఉన్నాయి. గ్రూప్ దశలో మొత్తం 72 మ్యాచ్‌లు జరుగుతాయి. 32 నాకౌట్ మ్యాచ్‌లు ఉంటాయి. గత ఫిఫా ప్రపం చకప్ కన్నా ఈసారి 40 మ్యాచ్‌లు ఎక్కువగా జరగనుండడం విశేషం. 2026 జూన్ 11 నుంచి జూలై 9 వరకు జరిగే టోర్నమెంట్‌కు అమెరికా, మెక్సికో, కెనడా అతిథ్యమివ్వనున్నాయి. క్వార్టర్ ఫైనల్స్ నుంచి అన్ని మ్యాచ్‌లు అమెరికాలోనే జరుగుతాయి. ఈ ప్రపంచంలో మరో ఆరు స్థానాలు ఖరారు కావాల్సి ఉంది. అందుకోసం 12వ ర్యాంకు ఇటలీ సహా 22 దేశాలు పోటీపడనున్నాయి.

### ఎవరు ఎక్కడ

గ్రూప్-ఏ: మెక్సికో, దక్షిణాఫ్రికా, కొరియా, ప్లేఆఫ్-డి విజేత
గ్రూప్-బీ: కెనడా, ఖతార్, స్విట్జర్లాండ్, ప్లేఆఫ్ ఏ విజేత
గ్రూప్-సీ: బ్రెజిల్, హైతీ, మొరాకో, స్కాట్లాండ్
గ్రూప్-డీ: అమెరికా, పరాగ్వే, ఆస్ట్రేలియా, ప్లేఆఫ్ సీ విజేత
గ్రూప్-ఈ: జర్మనీ, కోట్ డీ ఐవరీ, ఈక్వెడార్, కురాసోవో
గ్రూప్-ఎఫ్: నెదర్లాండ్స్, జపాన్, ట్యునీషియా, ప్లేఆఫ్స్ బీ విజేత
గ్రూప్-జీ: బెల్జియం, ఈజిప్ట్, ఇరాన్, న్యూజిలాండ్
గ్రూప్-హెచ్: స్పెయిన్, సౌదీ అరేబియా, ఉరుగ్వే, కాబో వర్డీ
గ్రూప్-ఐ: ఫ్రాన్స్, సెనెగల్, నార్వే, ప్లేఆఫ్-2 విజేత
గ్రూప్-జే: అర్జెంటీనా, అల్జీరియా, ఆస్ట్రియా, బోర్డాన్
గ్రూప్-కే: పోర్చుగల్, ఉజ్బెకిస్థాన్, కొలంబియా, ప్లేఆఫ్-1 విజేత
గ్రూప్-ఎల్: ఇంగ్లాండ్ క్రొయేషియా, పనామా, ఘనా

ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్..

## షెఫాలీ వర్మ నామినేట్

మహిళల వన్డే ప్రపంచ కప్ నెగ్గి.. టీమిండియా విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ మెరిసిన ఓపెనర్ షఫాలీ వర్మ.. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేటైంది. ఐసీపీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కోసం షఫాలీ వర్మతో పాటు యూఏఈకి చెందిన ఈషా ఓజా, థాయ్‌లాండ్‌కు చెందిన తిపట్చా పుట్టావాంగ్ నామినేట్ అయ్యారు.



# అఖండ-2 డేట్‌పై ఆసక్తి!



ఆర్థిక ఇబ్బందుల కారణంగా చివరి నిమిషంలో వాయిదాపడిన సినిమా అఖండ-2 ఎప్పుడు విడుదలవుతుందా? అని ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాకు హాట్ టాపిక్ ఏదీ అంటే అఖండ-2. త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తామన్న నిర్మాతల ప్రకటనపై.. ఆ డేట్ ఎప్పుడై ఉంటుందా? అని సినీ సర్కిల్స్ మరోపక్క లెక్కలేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ 'బుక్ మై షో' యాప్‌లో చేసిన అప్డేట్ చర్చనీయాంశమైంది. 'అఖండ 2' కొత్త విడుదల తేదీపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తోన్న వేళ.. బుక్ మై షో -ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానున్నట్టు అప్డేట్ ఇచ్చింది. అయితే, నిర్మాతల నుంచి అధికారిక విడుదల తేదీ ప్రకటన ఇంకా వెలువడలేదు కాబట్టి అలా అప్డేట్ చేసిందా? లేదంటే సంక్రాంతి బరిలో రానున్నట్టు అంచనా వేస్తూ వచ్చే ఏడాది అని పేర్కొందో? తెలియాల్సి ఉంది. గతంలో ఎన్నోసార్లు బాలకృష్ణ సినిమాలు సంక్రాంతికి వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న హిస్టరీని ఔత్సాహికులు, అభిమానులు బయటకు తీసి లెక్కలేస్తున్నారు. దీంతో అఖండ-2 ఇక పెద్ద పండగకే వచ్చి సందడి చేస్తుందేమో చూడాలన్న టాక్ వినిపిస్తోంది.

### బ్లాక్‌బస్టర్ తేదీతో వస్తాం: రామ్ అచంట

అఖండ-2.. తాండవంపై తాజాగా నిర్మాత ఒక పోస్ట్ షేర్ చేశారు. త్వరలోనే బ్లాక్‌బస్టర్ తేదీతో వస్తామన్నారు. అందుకే 'బుక్ మై షో' సంక్రాంతిని ఉద్దేశించి వచ్చే ఏడాది అని పెట్టినట్టు అభిమానులు చర్చించుకుంటున్నారు.

### మాకు వేరే ప్లాన్స్ లేవు

ఊహించని విధంగా నందమూరి బాలకృష్ణ నటించిన తాజా చిత్రం అఖండ-2 వాయిదా పడిన సంగతి తెలిసిందే. మేకర్స్ చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో.. కొత్త రిలీజ్ డేట్‌కు వెళ్లాల్సి వస్తోంది. అయితే డిసెంబరు 25కే అఖండ-2 థియేటర్లకు వచ్చే పరిస్థితి ఉంటే మాత్రం.. తమ సినిమా పోటీ ఎదుర్కోక తప్పదంటున్నాడు ఆది సాయికుమార్. ఈ యువ హీరో నటించిన సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'శంబాల'ని డిసెంబర్ 25న లాక్ చేసుకున్నారు. సోషల్ మీడియాలో దీనిపై ఆది స్పందిస్తూ.. అదే డేట్‌లో అఖండ-2 వస్తే మాత్రం.. మేము ఆ డేట్‌నుంచి తప్పుకునే పరిస్థితి లేదు. మాకు వేరే ప్లాన్స్ కూడా పెట్టుకోలేదు.. అని వినయంగా వెల్లడించాడు. కానీ ముందు పరిస్థితులు ఎలా ఉంటాయో చూద్దామని అన్నాడు. సో క్లాష్ ఉంటుందో లేదో ఇంకా కన్ఫర్మ్ కాలేదు కానీ ఒకవేళ ఉంటే మాత్రం తాము వెనక్కి వెళ్లే అవకాశాలు తక్కువేనన్నది ఆది చెబుతోన్న మాట. సో అఖండ-2 డేట్ ఏంటి? అనేది రివీల్ కావాల్సి ఉంది.

## తెలుగులోనే.. డబ్బింగ్ చెప్తా



'గుమ్మడి నర్సయ్య' బయోపిక్ కోసం తెలుగు నేర్చుకుని డబ్బింగ్ చెబుతానంటున్నారు కన్నడ స్టార్ శివరాజ్ కుమార్. విప్లవ పార్టీ నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితంపై సినిమా రానున్న విషయం తెలిసిందే. 'గుమ్మడి నర్సయ్య' పాత్రను శివరాజ్‌కుమార్ చేయనున్నారు. నేడు పాల్వంచలో జరిగిన చిత్ర ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ.. "ఈ ప్రాజెక్టుపట్ల గర్విస్తున్నా. ఓ మంచి మనిషి జీవిత చరిత్రలో నటించే అవకాశం దక్కింది. 'మన కోసం కాదు.. ఇతరుల కోసం బతకాలని' మా నాన్న చెప్పేవారు. అదే అలవాటు చేసుకున్నా. శుక్రవారం గుమ్మడి నర్సయ్య ఇంటికి వెళ్లి వాళ్ల కుటుంబీకులను కలిశాను. సొంత మనుషులన్న భావన కలిగింది. ఆయన బయోపిక్ చేస్తున్నాను కనుక ఈ మాట చెప్తున్నానని అనుకోవద్దు. ఇది నేను మనస్ఫూర్తిగా చెబుతున్న మాట. నర్సయ్యను చూస్తుంటే మా నాన్నను చూసినట్టే అనిపించింది. ఈ సినిమా కోసమే తెలుగు నేర్చుకుని డబ్బింగ్ చెప్పాలని నిర్ణయించుకున్నా. ఈ చిత్రం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుంది. ముఖ్యంగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువత దీన్ని కచ్చితంగా వీక్షించాలి" అని శివరాజ్ కుమార్ అన్నారు.

## 'ధురంధర్'కు భలే ఓపెనింగ్స్..



బాలీవుడ్ స్టార్ హీరో రణ్వీర్ సింగ్ నటించిన ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ "ధురంధర్". విడుదలకు ముందే మంచి బజ్ క్యాచ్ చేసిన ప్రాజెక్టు.. షాకింగ్ రన్ టైం మూడున్నర గంటల వ్యవధితో థియేటర్లకు వచ్చింది. అయినప్పటికీ ఆడియెన్స్‌ని ఎంగేజ్ చేస్తున్న సినిమా.. బాలీవుడ్ మార్కెట్‌లో మంచి ఓపెనింగ్స్‌ని సాధించింది. మొదటి రోజు సినిమా 28.6 కోట్ల నెట్ వసూలు కేవలం ఇండియానుంచే రాబట్టిందట.

వరల్డ్ వైడ్ ఈ లెక్క మరింత ఉంటుందనే చెప్పాలి. చాలాకాలం తర్వాత రణ్వీర్ నుంచి సాలిడ్ సినిమా పడింది కాబట్టి లాంగ్ రన్ పడే అవకాశం ఉందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. సో లాంగ్‌రన్‌లో ఈ సినిమా ఎక్కడ ఆగుతుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నా, సంజయ్‌దత్ తదితరులు నటించగా ఆదిత్య ధర్ సినిమాను తెరకెక్కించారు.

## ట్రైలర్‌లో 'వా వాతియార్'



కార్తి నటిస్తున్న తాజా చిత్రం 'వా వాతియార్'. కృతిశెట్టి హీరోయిన్. నలన్ కుమారస్వామి దర్శకుడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సినిమా తెలుగులో 'అన్నగారు వస్తారు' టైటిల్‌తో డిసెంబర్ 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ ఆకట్టుకుంటోంది.

## క్లాసిక్‌గా.. శశిరేఖ ప్రోమో



చిరంజీవి, నయనతార కాంబోలో దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ "మన శంకర వరప్రసాద్ గారు". సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన ఫస్ట్ సింగిల్ సూపర్ వ్యూస్‌తో హిట్టుకొట్టింది. సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్‌కి తరువాతి సాంగ్‌గా 'శశిరేఖ' పాటని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. సాంగ్ నుంచి మేకర్స్ తాజాగా ప్రోమోని వదిలారు. ప్రోమో కూడా ప్రామిసింగ్‌గా ఉండటమే కాదు, క్లాసిక్ టచ్‌తో సాగడంతో మెగా ఫ్యాన్స్‌లో ఉత్సాహం ఉరకలేస్తోంది. చిరంజీవి నయన్‌లపై ఒక రొమాంటిక్ కపుల్ డ్యూయెట్‌లా దీన్ని చూడొచ్చు. అలాగే భీమ్స్ మరోసారి మంచి బీట్స్‌ని అందించాడు. ఇక ఈ ఫుల్ లిరికల్ సాంగ్ డిసెంబర్ 8న రిలీజ్ కానుంది. ఫుల్‌సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. సినిమాని షైన్ స్క్రీన్ నిర్మిస్తుంటే.. వెంకీ మామ కీలక పాత్ర చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది.

## జపనీయులకు.. ప్రభాస్ పిచ్చి

దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తన భారీ సినిమాలతో హీరోలని గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లాడన్నది కాదనిలేని సత్యం. డార్లింగ్ ప్రభాస్‌కి జపాన్ దేశంలో ఎనలేని ఆదరణ దక్కిందంటే.. అందుకు రాజమౌళి బాహుబలి కారణం. అక్కడనుంచే జపాన్‌లో ప్రభాస్ సినిమాలకి డిమాండ్, ప్రభాస్ అంటే క్రేజ్ పెరుగుతూ వచ్చాయి. తాజాగా ప్రభాస్ 'బాహుబలి ది ఎపిక్' విడుదలైన నేపథ్యంలో ప్రభాస్, నిర్మాత శోభు యార్లగడ్డ స్పెషల్ ప్రీమియర్స్‌కి జపాన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో రాజమౌళి తనకు పంపిన లేఖని ప్రభాస్ పంచుకున్నాడు. 'నేను నాలుగుసార్లు జపాన్ వెళ్లి ఉంటా. వెళ్లిన ప్రతీసారి ఎదురైన ప్రశ్న -ప్రభాస్ ఎప్పుడు ఇక్కడికి వస్తున్నాడు? అని. మొత్తానికి నా బాహుబలి తన రెండో ఇంటికి చేరాడు. ఈ విజిట్‌ని ఎంజాయ్ చేస్తున్నావని అనుకుంటున్నా' అంటూ రాజమౌళి పోస్టు పెట్టారు. దీనికి ప్రభాస్ అంతే ఆనందంగా రీపోస్టులో స్పందిస్తూ.. "ఈసారి మనిద్దరం కలిసి జపాన్ వద్దాం" అని పేర్కొన్నాడు. దీనితో ఈ పోస్టులు వైరల్‌గా మారాయి. జపాన్ ఆడియెన్స్‌లో ప్రభాస్ క్రేజ్‌ని అంచనా వేసుకోవచ్చు.





## 'పీకీ బ్లైండర్స్'కి నెట్‌ఫ్లిక్స్ డేట్

ప్రపంచవ్యాప్తంగా ఓటీటీ ఆడియెన్స్‌లో మంచి రీచ్ ఉన్న సెన్సేషనల్ హిట్ సిరీస్‌లలో ఓపెన్ హైమర్ నటుడు కిలియన్ మర్ఫీ లీడ్ రోల్‌లో నటించిన సాలిడ్ సిరీస్ 'పీకీ బ్లైండర్స్' ఒకటి. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ కూడా పెద్ద హిట్. అయితే ఈ సిరీస్ ఫ్యాన్స్‌కి ఆ మధ్య సాలిడ్ న్యూస్‌ని మేకర్స్ అందించారు. ఈ సిరీస్‌ని ఒక సినిమాగా తీస్తునట్టుగా కన్ఫర్మ్ చేశారు. ఇక ఫైనల్‌గా ఈ సినిమాకి డేట్‌ని నెట్ ఫ్లిక్స్ అందించింది. వచ్చే ఏడాది మార్చ్ 20న నేరుగా నెట్ ఫ్లిక్స్‌లోనే విడుదల చేస్తున్నట్టుగా కిలియన్‌పై ఓ స్ట్రైకింగ్ పోస్టర్‌ని 'పీకీ బ్లైండర్స్ -ది ఇమ్మోర్టల్ మ్యాన్' అంటూ రిలీజ్ చేసి కన్ఫర్మ్ చేశారు. సో ఈ అప్డేట్ మాత్రం ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చే న్యూస్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని టామ్ హార్పర్ దర్శకత్వం వహించగా కిలియన్ మర్ఫీ, ఈ పాత్ర రచయిత స్టీవెన్ నైట్ నిర్మాణం వహించారు.